

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | నవంబర్ 9, 2023 | www.navatelangana.com

6వ రోజు నామినేషన్ల జోరు..

- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 53 నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-విలేకర్లు

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆరవ రోజు బుధవారం నామినేషన్ల జోరు పెరిగింది. 12 నియోజకవర్గాలకు గాను ఒక్కరోజు 53 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధానంగా బీఆరఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు భారీ ర్యాలీలతో నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసొచ్చి నామినేషన్లు సమర్పించారు.

భూపాలపల్లి : భూపాలపల్లి నియోజకవర్గంలో 9మంది జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రమాదేవికి నామినేషన్ పత్రాలు అందించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యానారాయణరావు 2వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ తరుపున భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చందుపట్ల కీర్తీ రెడ్డి 2వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా అల్లం మహేష్, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నుండి వంగర సాంబయ్య, ఆధార్ పార్టీ తరుపున తాళ్ళపల్లి రమేష్ గౌడ్ 2వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, సిపిఐ(ఎంఎల్) తరుపున మారేపల్లి మల్లయ్య, బీఎస్పీ పార్టీ తరుపున గజ్జి జితేందర్‌తోపాటు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పొన్నం బుచ్చయ్య, సిరిపల్లి రాజయ్య నామినేషన్లు దాఖలు చేశారు.

జనగామ : జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 12 నామినేషన్లు దాఖలయ్యాయి. జనగామ నియోజకవర్గంలో 3, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో-4 పాలకుర్తిలో-4 నామినేషన్లు వేశారు. జనగామ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి పులి పాక సుజాత, ధర్మసమాజ్ పార్టీకి చెందిన గొల్లపల్లి చిరంజీవి, రిపబ్లిక్ కన్ పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన మంతెన నరేష్‌లు నామినేషన్లు వేశారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థులు బొల్లెపాక రాజేష్, సాగరాజు, యుగ తులసి పార్టీకి చెందిన దండెను రత్నం కాంగ్రెస్ పార్టీకి చెందిన సింగారపు ఇందిర నామినేషన్లను ఆర్ ఓకు అందజేశారు. పాలకుర్తి నియోజకవర్గం లో మార్క్సిస్టు లేనినిస్టు పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన మాన్యపు విజేందర్, బీజేపీకి చెందిన రామ్ మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్‌కు చెందిన ఎర్రబెల్లి ఉషాదేవి, స్వతంత్ర అభ్యర్థి జేరిపోతుల ఉపేందర్ నామినేషన్లు వేశారు.

వరంగల్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు వేరు వేరుగా రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషాకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. వరంగల్ తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్నపునేని నరేందర్, వీటీఆర్‌పి తరపున ఉజ్జగిరి కమలాకర్, స్వతంత్ర అభ్యర్థిగా ఆర్ రవీందర్, ఎంసీపీఐ(యు)అభ్యర్థిగా సుంచు జగదీష్ వేరువేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి 6 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి గట్ల యుగంధర్, స్వతంత్ర అభ్యర్థులు గొల్లైన నరేందర్, సత్య ప్రకాష్ పూసల, బంక రాజు, గుర్రం శాంతమ్మ, సాయిని రవీందం నామినేషన్ పత్రాలను సమర్పించారు.

వర్ధన్న పేట : వర్ధన్నపేట నియోజకవర్గంలో 5 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజ కేఆర్ నాగరాజు, ఎంసీపీఐ(యూ) తరపునకొత్త పల్లి సావిత్రి,

▸ మిగతా 2లో...



అభివృద్ధిలో...
నర్సంపేట అగ్రగామి

- పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

"విజన్‌తో కేసీఆర్ పాలన అందించడం వల్ల నర్సంపేటను అభివృద్ధిలో అగ్రగామీగా తీసుకెళ్లాను..గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గంలో ఇంటింటా సంక్షేమ ఫలాలు అందాయి..అందుబాట్లో ఉండి ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నాను..మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించండి..మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి ఆదర్శవంతంగా మీ ముందు నిలబెడుతా.." అంటూ నర్సంపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నర్సంపేట అసెంబ్లీ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థిగా పెద్ది సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. తదుపరి మీడియా పాయింట్‌లో పెద్ది మాట్లాడుతూ కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి ఎన్నికల బరిలో దిగుతున్నానని తెలిపారు. గడిచిన ఐదేండ్ల తన పదవీ కాలంలో కరోనా కష్టకాలంతో రెండేండ్లు గడ్డుపరిస్థితులు ఎదురైందన్నారు.అనేక మంది బాధితులకు ప్రత్యేకించి ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఆదుకున్నామని, తెలిపారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రజలకు ఆపదలో ఆత్మస్థైర్యాన్ని నింపామని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికై విజన్‌తో ముందుడుగు వేశామని, కేసీఆర్ ఇచ్చే సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేకమైన

▸ మిగతా 2లో...



ములుగు నియోజకవర్గమే
నా కుటుంబం

- ప్రజలే నా కుటుంబ సభ్యులు
- దనసరి అనసూయ (సీతక్క)

నవతెలంగాణ- ములుగు

ములుగు నియోజకవర్గమే నా కుటుంబము, ప్రజలే నా కుటుంబ సభ్యులని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ అభ్యర్థి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో భారీ జన సందోహం వెంట రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ప్రభుత్వ అతిథి గహం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ లో మీడియా సమావేశంలో సీతక్క మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పరిష్కారానికి నిరంతరం కషి చేశానని అన్నారు. కరోణ సమయంలో నా నియోజకవర్గ ప్రజలకు ఏ లోటు లేకుండా సమస్యలు రాకుండా

▸ మిగతా 2లో...



అభివృద్ధి, సంక్షేమం, సేవ
నా ప్రధాన ఎజెండాలు

- పుట్ట మధుకర్

▸ వివరాలు 2లో...

అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

- డాక్టర్ భూక్య మురళీ నాయక్

▸ వివరాలు 2లో...





మరింత సేవ చేస్తా

- నన్నపనేని నరేందర్

▸ వివరాలు 2లో...

అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఎమ్మెల్యే శంకర్ నాయక్

▸ వివరాలు 2లో...



సబ్బండ వర్గాల సంక్షేమం
కాంగ్రెస్ తోనే సాధ్యం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమాదేవికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని సోనియా గాంధీ

▸ మిగతా 2లో...

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం నవంబర్ 09, 2023 www.navatelangana.com

మొదటిపేజీ తరువాయి....

ములుగు నియోజకవర్గమే నా కుటుంబం

ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీ గళం ఎత్తి మాట్లాడడం జరిగిందన్నారు. ప్రతి సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలను నిరంతరం కలుస్తూ పరిష్కారం దిశగా కృషి చేశానని అన్నారు. ఆ సమయంలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కూడా లభించిందన్నారు. అలాంటి తనను ఓడించడానికి వందల కోట్లతో వలస నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. స్థానికంగా బలం లేకపోవడంతో పొరుగు నియోజక వర్గాల నుండి బడా నాయకులను దిగుమతి చేసుకొని తన ఓటమి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. వారి కుట్రలకు బెదరను అని ప్రజాబలం ముందు అవన్నీ బలాదూర్ అన్నారు. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని సిద్ధిపేట సిరిసిల్ల గజ్వేల్‌ను తలదన్నే విధంగా ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మరోసారి మీ ఆడబిడ్డగా ఆదరించి గతంలో కంటే అధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని వేడుకున్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం..

నాయకత్వం రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించి గెలిపించాలని అన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి వర్గీయులు కాంగ్రెస్ నాయకులపై దాడి చేస్తున్నారని డిసెంబర్ 3న ఒక్క కార్యకర్తపై దాడి జరిగిన సహించేది లేదని అన్నారు. ఎమ్మెల్యే చేసే దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసి సంక్షేమ ఫలాలు మీ ఇండ్లలోకి చేర్చే విధంగా కృషి చేస్తానని, తనను ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గాదర్ల అశోక్, రిటైర్డ్ ఏఎస్పి ఆర్ ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి, పిసిసి సభ్యుడు చల్లూరి మధు,వైఎస్ఆర్ టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, సీనియర్ నాయకులు ఖ్యాతిరాజు సాంబమూర్తి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, నాయకులు పుప్పాల రాజేందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ మండలా అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా

డాక్టర్ భూక్య మురళినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

అవినీతి అక్రమాలలో అహంకారంతో విర్రవీగుతున్న బీఆర్ఎస్ నాయకులకు కాలం చెల్లిందని భవిష్యత్తులో మానుకోట అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్‌లో ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులు యువత విద్యార్థులు, రైతులు, ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. రెండుసార్లు అధికారంలోకివచ్చేసరికి బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలు పెరిగిపోయయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహబూబాబాద్ ప్రాంతం తెలంగాణలో ఆశించిన అభివృద్ధి చెందలేదు అన్నారు. నేటికీ విద్య ఉపాధి, ఉద్యోగ వైద్య రంగాల్లో పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని అన్నారు. రైతాంగానికి రుణమాఫీ చేయలేదని సకాలంలో ధాన్యం డబ్బులు చెల్లించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలు భవిష్యత్తులో తెలంగాణ ప్రజలకు సుభిక్షంగా ఉండబోతున్నాయని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్, తదితరులు పాల్గొన్నారు

మరింత సేవ చేస్తా : నన్నపనేని నరేందర్

నవతెలంగాణ-వరంగల్

తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కలిసి నామినేషన్ దాఖలను ఆర్‌వో షేక్ రిజ్వాన్‌కు అందజేశారు.అనంతరం మున్సిపల్ ఆవరణలోని మీడియా పాయింట్‌లో మాట్లాడారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపురం సర్పంచ్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ మామిడి రవి బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చేరారు. ఆయనతోపాటు జఢఆర్ ఎస్ జిల్లా నాయకులు లింగంపల్లి పాపారావు, గణపురం మండల సీనియర్ నాయకులు ఉపేందర్ రావు, వారి అనుచరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

6వ రోజు నామినేషన్ల జోరు...

మొదటిపేజీ తరువాయి....

బీజేపీ తరపున కొండేటి శ్రీధర్, ధర్మసమాజ్ పార్టీ తరపున రొడ్డ మురళి కృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా ఇల్లందుల శోభన్‌బాబు నామినేష్ దాఖలు చేశారు.

పరకాల : పరాల నియోజకవర్గంలో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంకు చేరుకొని నామినేషన్లు దాఖలు చేశారు.

ములుగు : ములుగు నియోజకవర్గంలో మూడు నామినేషన్ దాఖలయ్యాయి. ధనసరి అనసూయ సీతక్క (భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ), పోరిక పోమా నాయక్(స్వతంత అభ్యర్థి), మల్యాల మనోహర్(ధర్మ సమాజ్ పార్టీ) నామినేషన్లు దాఖలు చేశారు.

మహబూబాబాద్ : మహబూబాబాద్‌లో 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి. గతంలో రెండు నామినేషన్లు దాఖలుగా ఈరోజు నాలుగు నామినేషన్లు దాఖలుగాక మొత్తం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ నుంచి బానోత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నుంచి డాక్టర్ భూక్య మురళినాయక్, బీజేపీ నుంచి బానోత్ హుస్సేన్‌నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా బట్టు భిన్నమ్మ నామినేషన్ దాఖలు చేశారు.

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు మరో ఇద్దరు ఇండిపెండెంట్లు నామినేషన్ దాఖలు చేశారు.

హన్మకొండ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి గట్ల యుగంధర్ బుధవారం నామినేషన్ వేశారు. తన నామినేషన్ పత్రాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్. రమేష్ కు అందజేశారు.

మరిపెడ : మహబూబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు. చిల్లంచర్ల గ్రామం వాసి వాంకుడోత్ రవికుమార్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి వాసి ధరమ్ సోతు రెడ్యానాయక్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా , నర్సంహులపేట మండలం గ్యామ తాండా తండ వాసి భూక్య సంగీత, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా, మరిపెడ మండలం అనేపురం వాసి భుఖ్య గోపికష్ణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లాల్య తండావాసి అజ్మీర రత్నం ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు నరసింహారావు పేర్కొన్నారు.

పాలకుర్తి : తెలంగాణలో జరిగే సాధారణ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం పాలకుర్తిలో నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నుండి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దేవి, మార్క్ లిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రెడ్ ఫ్లాగ్ నుండి మాన్యపు బుజెంధర్, భారతీయ జనతా పార్టీ నుండి లేగ రామ్మోహన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా జేరిపోతుల ఉపేందర్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదటి రోజు 8వ తేదీ నాటికి 10 నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. ఏఆర్ఓ తీరందాస్ వెంకటేశం, ఎలక్షన్ డిటి రామారావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అబివృద్ధి పథకాలు చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కోరారు. బుధవారం మహబూబాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మారినేని వెంకన్న చౌడవరపు రంగారావుతో కలిసి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తొలుత క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేసి నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి అలివేలుకు అందజేశారు. ఆర్డీవో కార్యాలయం బయట విలేకర్లతో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో మానుకోట ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఏర్పాటుతోనే అభివృద్ధి పథకాలు ప్రారంభమయ్యాయని అన్నారు. విద్యా వైద్యా రంగాల్లో మహబూబాబాద్ గణనీయమైన అభివద్ధి సాధించిందని అన్నారు వైద్య కళాశాల నర్సింగ్ కళాశాల ఏర్పాటు అయిందని, ఇంజనీరింగ్, హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి స్థాయి పెంచి పేదలకు వైద్యం అందించుకుంటున్నామన్నారు. నాడు నియోజకవర్గం వెనుకబడి ఉండేదని, నేడు తాగునీరు సాగునీరు విద్యా వైద్యం రోడ్లు సంక్షేమ పథకాలు అబివద్ధి సాధిస్తుందని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందాయన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో అన్ని ఆవాస ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. అందరి సంక్షేమ కోసం బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు

అభివృద్ధిలో నర్సంపేట అగ్రగామీ

పైలెట్ ప్రాజెక్టులు తీసుకొచ్చామని తెలిపారు. దళితులకు పాడి గేదెలు పంపిణీ చేశామని, రైతులకు కరెంట్ మోటర్‌లు, రూ. 32కోట్ల సబ్సిడీ వ్యవసాయ ఆధునీకరణ పరికరాలను అందజేశా మన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను కేసీఆర్ ఓదార్చాడని తెలిపారు. ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం అందించి భరోసానిచ్చాడన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కష్టాల్లో ఉన్న ప్రజలను పలకరించింది లేదని, కనీసం కన్నెత్తైనా చూడలేదని విమర్శించారు. గోదావరి జలాలు తీసుకొచ్చి పాకాల, రంగయ చెరువులను నింపి రెండు పంటలకు నీరందించామన్నారు. ఫలితంగా రైతులు పండించిన పంటలను నిల్వల చేసుకొనేందుకు లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించామని తెలిపారు. పేద పిల్లలకు విద్యా అవకాశాలను మెరుగుపర్చేందుకు 10 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. పల్లె దవాఖానా నుంచి జిల్లా ఆసుపత్రి వరకు నిర్మించామని, మరో అడుగు ముందడుగు వేసపి చరిత్రలో నిలబడేలా మెడికల్ కాలేజ్‌ను మంజూరు తీసుకొచ్చామన్నారు. నర్సంపేటలోనే మెరుగైన కార్పోరేట్ వైద్యం అందడమే కాకుండా వైద్య వృత్తి చదువులు అందుబాట్లోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి పల్లెకు, తండాకు బీటీ రోడ్లను వేశామని, అంతర్గత సీసీ రోడ్లతో మౌళిక సదుపాయాలను మెరుగుపర్చామన్నారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరాకై ప్రతి వీధిలో పైప్‌లైన్ వేసి నల్లాలను అమర్చుతున్నామని అన్నారు. మరో నెల వ్యవధిలో ఇంటింటా శుద్ధి నీటిని అందించే సంకల్పం నెరవేరబోతుందన్నారు. ఆధునిక పాకాల ఆడిటోరియం నిర్మించామని, ప్రతి సామాజిక కులాలకు ఆత్మగౌరవ వేదికలుగా కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా నర్సంపేటలో పైప్‌లైన్ వేసి తక్కువ ధరకు వంట గ్యాస్‌ను అందిస్తున్నామన్నారు. త్వరలో ప్రతి గ్రామానికి పైప్ లైన్ విస్తరించి ఇంటింటా గ్యాస్ సరఫరా చేస్తామని తెలిపారు. మిగిలిపోయిన పనులు, లక్ష్యాలు పూర్తి కావాలంటే తనకు ప్రజలు మరో సారి గెలిపిస్తేనే సాధ్యమవుతాయన్నారు. విజన్ లేని కాంగ్రెస్ చేతికి అధికారం ఇస్తే నియోజకవర్గం అధోగతి పాలుకాకతప్పదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సీఎంగా ఇక్కడ తనను ఎమ్మెల్యేగా మరో సారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి పీ.ప్రకాశ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, నెక్కొండ ఎంపీపీ జాటోతు రమేష్, సత్యనారాయణ, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం,సేవ నా ప్రధాన ఎజెండాలు

బీఆర్ఎస్ మంథి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధుకర్ నామినేషన్ పత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా, మామూలు కుటుంబంలో పుట్టిన బీసీబిడ్డగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే ఇక్కడ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటికే తాను ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధితోపాటు తన తల్లిపేరున స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించానన్నారు. సంక్షేమ, అభివృద్ధి, సేవ నా ప్రధాన ఏజెండాలని అన్నారు. తొమ్మిదేండ్లుగా మంథని నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్తిగా బరిలో నిల్చున్నానని, ప్రజలు ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం గొప్పదని, కేసీఆర్ బీమా, ఫించన్‌ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.3వేలు, ఇలా ఇంకా అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వీటితోపాటు తన సొంతంగా సేవలు అందిస్తామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది పేద బిడ్డలు ఉన్నత చదువులు చదువుకునే ఆరాటం ఉన్నా అవకాశం లేక చదువుకు దూరం అవుతున్నారని అన్నారు.

అలాంటి వారికి హైదరాబాద్‌లో రెండు హస్టల్‌లు ఏర్పాటు చేసి పైసా ఖర్చు లేకుండా పై చదువులు చదివించే బాధ్యత తీసుకుంటాన న్నారు. ఆడబిడ్డలకు గతంలో సామూహిక వివాహలు జరిపిం చినట్లుగానే మంథని, కాటారంలలో కూడా చేపడతామని అన్నారు. గృహలక్ష్మిపథకం ద్వారా ఇళ్లు మంజూరీ చేయించి దగ్గరుండి గృహ ప్రవేశం చేయిస్తానని హామీ ఇచ్చారు. మంథని నియోజకవర్గ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వేయి కోట్లు ప్రకటించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వా త మంథని రూపు రేఖలు మార్చుతానన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ఏర్పాటు చేయిస్తానని అన్నారు. మంథని మండలం ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు అనేక సమస్యలు తీర్చుతానని అన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, బీసీ బిడ్డగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు ఆలోచన చేసి ఆదరించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదన్నారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధిని పేదోళ్లకు తనవంతు సేవ చేసి చూపించానని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సభ సక్సెస్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిదని అన్నారు. సమిష్టిగా ప్రజలను తరలించడంలో ఎంతో కష్టపడ్డారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజలు సైతం బీసీ బిడ్డను కాపాడుకోవాలని బారీగా తరలివచ్చి ఒక మంచి సందేశం ఇచ్చారని అన్నారు. అంచనాకు మంచి ప్రజలు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు.

రాయపర్తి సరిహద్దు చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కిష్టపురం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ ద్వారా వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా డబ్బులు తీసుకువెళ్లే వ్యక్తులకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలఅన్నారు. చెక్ పోస్ట్ గుండా డబ్బు, మద్యం సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని వదలకుండా తనిఖీలు చేయాలన్నారు. తదుపరి స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఏసీపీ రఘు చందర్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ సూర్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

- వరంగల్ జిల్లా డీఎస్ఓ చందన్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా రెడ్డిపాలెం నుండి కొత్తపేట రోడ్ నుండి వెళ్తున్న అశోక లేలాండ్ వాహనం పీడీఎస్ బియ్యంను అక్రమంగా తరలించుచుండగా జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ఆదేశాల మేరకు డీ టీ సీ ఎస్ కిరణ్ కుమార్ జప్తు చేశారని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పీడీ ఎస్ బియ్యంను ఎంఎల్ఎస్ పాయింట్ ఏనుమాముల వరంగల్ కు జప్తు చేసిన వాహనం ఎనుమాముల పోలీస్ స్టేషన్ లో అప్పగించామని తెలిపారు. అట్టి వ్యక్తి అయినా షేక్ హమీద్ తండ్రి షేక్ అబ్దుల్ డ్రైవర్ ప్రధాన సూత్రధారైన అనిల్‌పై ఈసీ ఆక్ట్ 1955 నిబంధన ప్రకారం 6-ఏ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. పీడీఎస్ బియ్యంను అక్రమంగా తరలించిన వారిపై ప్రత్యేక బందం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అక్రమంగా కొనుగోలు, రవాణా చేస్తున్న సమాచారంను జిల్లా పౌర సరఫరాల అధికారి వరంగల్ ఫోన్ నెంబర్ 8008301545 కు తెలియజేయలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాశీర్వాదంతోనే విజయం సాధిస్తా

- భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి తరలిన కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ పార్టీ అండ, ప్రజల ఆశీర్వాదంతోనే అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి దాల్మీ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ కేంద్రానికి భారీ ర్యాలీగా చేరుకొని ఆయన నామినేషన్ పత్రాలను ఎన్ని కల అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడేకి సమర్పించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు తన నామినేషన్‌పత్రాన్ని ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానం ఆవరణలో దేవుని పాదాల ముందు పెట్టి గెలిపించాలని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఐనవోలు, పున్నేలు, పంథిని, కట్ర్యాల, ఇల్లంద గ్రామాల మీదుగా తన వాహనాలు, బైక్, ట్రాక్టర్‌లతో బారీ ర్యాలీగా కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు డప్పుచప్పుళ్లు, కోలాటాలతో మహిళలు నృత్యాలు చేస్తూ, పూలు చల్లుతూ నాగరాజుకు బ్రహ్మరథం పట్టారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీకి జరుగుతున్న ఎన్నికలు కావని న్యాయానికి అవినీతి పాలకులకు మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కార్పొరేషన్ లోన్సలలో పది సంవత్సరముల నుండి పెద్దఎత్తున యువతకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటివరకు కూడా కార్పొరేషన్ లోన్స్ ఇవ్వలేదని ఇది నాకు చాలా బాధాకరమన్నారు. ప్రతి కులంలో అనేకమంది అవస్థల పాలవుతూ అప్పులలో బతుకుతున్న వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా అరూరి. రమేష్ పట్టించుకోలేదని ఇప్పటికైనా ఆరూరి రమేష్‌ను ప్రజలు నమ్మడం లేదని అతని కారు టైర్లు ఇంజన్ పగిలిపోయిందని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి, అడ్వకేట్ నిమ్మాని శేఖర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, చిలుముల్ల భాస్కర్, యువజన విభాగం నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ఎన్నికల వ్యయ వివరాలు పక్కాగా నమోదు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిబంధనల మేరకు అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులతో ఎన్నికల వ్యయాల నమోదు, ఓటర్లనమోదు శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించి వాటిని ఎన్నికల సంఘానికి ఖచ్చితంగా రోజు వారి నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారం తీసుకుంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారిగా ఆర్ఓలతో సంప్రదించుకొని ఎన్నికల వ్యయం సంబంధించి ఏఈఓలు సమావేశం నిర్వహించు కుంటూ నామినేషన్ కు ముందు నామినేషన్ తర్వాత ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పొందుపరచాలన్నారు.

సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎన్నికల వ్యయానమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెక్‌లిస్ట్‌కు సంబంధించి అభ్యర్థికి బ్యాంక్ ఎకౌంట్, సంబంధించిన వివరాలను షాడో అబ్జర్వర్ రిజిస్టర్లో నమోదుచేయాలన్నారు. ఎంసీఎంసీ కమిటీద్వారా రోజువారీ దినపత్రికల్లో, లోకల్ ఛానెల్స్‌లో వచ్చే పెయిడ్ న్యూస్‌పై ప్రతిరోజు నివేదించాలన్నారు. రాజకీయ సభ్యులు సమావేశాలు నిర్వహించే సమయంలో వాటిని నిశితంగా రికార్డ్ చేయాలని, వినియోగించే ప్రతి వస్తువు రేట్‌చార్ట్ ప్రకారం అభ్యర్థి ఎన్నికల ఖాతాలో నమోదు జరిగే విధంగా నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లలో ఓటు హక్కు వినియోగంపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్‌తూర్పు నియోజకవర్గాల్లోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాల ద్వారా విస్తత ప్రచారం కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లోని గత అసెంబ్లీఎన్నికల్లో ఓటు శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నమోదు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ నోడల్ ఆఫీసర్‌సంజీవరెడ్డి, పుష్పలత భాగ్యలక్ష్మి, రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహమూర్తి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, ఏఈఓలు బి.శ్రీనివాసరావు, మానస, నారాయణరావు, ఏఓ శ్రీకాంత్, పర్యవేక్షకులు జగదీష్‌లు పాల్గొన్నారు.

నాడు.. నేడు.. ఎప్పుడు జనంతోనే : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

నాడు నేడు ఎప్పుడు జనంతోనే ఉంటానని.. నేను పక్కాలోకల్ అని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యానించారు.గురువారం మండలంలోని రాగన్నగూడెం,గణేష్ కుంటతండా, జేతురంతండా, జింకు రాంతండా, ఎర్రకుంటతండా, కేశవపురం, జయరాంతండా, పోతిరెడ్డిపల్లి, వాంకుడోత్‌తండా, పన్యానాయక్‌తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మ, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. వ్యవసాయ కూలీకి వెళ్లే మహిళలు ఎర్రబెల్లిని ప్రేమతో పలకరించి తెచ్చుకున్న సద్ది బువ్వను ఆప్యాయంగా తినిపించారు. గ్రామాల్లో, తండాల్లో చేపట్టిన ప్రచారం అడుగడుగునా ఆప్యాయత అనురాగాలతో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి మండల ప్రజలు నా కుటుంబ సభ్యులు అంటూ పేర్కొన్నారు. ప్రతి పల్లెను సమగ్ర అభివృద్ధి చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతూ సుభిక్షంగా వర్ధిల్లుతుందనిఉపోద్ఘాటించారు. గ్రామాల అభివృద్ధే అంతిమ లక్ష్యంగా పనిచేశాఅన్నారు. ప్రతి ఒక గ్రామంలో ఎన్నడు లేనంత అభివృద్ధి చేశానన్నారు. మౌలిక వసతుల కల్పనతో పల్లెలు కొత్తరూపు సంతరించుకొని స్వచ్ఛతలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అని వివరించారు. పల్లెల సమగ్రాభివద్ధితోనే గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం, గ్రామాల ప్రగతి, ప్రజా జీవన ప్రమాణాల్లో పురోగతిని సీఎంకేసీఆర్ ఆశయ సాధనతో సాధించామన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగుకుమార్, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మండల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, సురేందర్‌రావు, పూస మధు, నాయిమ్, గబ్బేట బాబు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి : ఆరూరి రమేష్

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్నివర్గాలను అభివృద్ధి చేసి ఓట్లు అడగడానికి వచ్చానని మరోసారి ఆశీర్వదించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మండలంలోని వడ్లకొండ, రోళ్లకల్, నారాయణపురం, ఇస్లావత్ తండా ,దౌలత్‌నగర్, గోరుగుట్ట తండా, జమాల్‌పురం, తురకలసోమారం, చౌటపెల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. పాల్గొన్నారు. 2014, 2018 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను వర్ధన్నపేట ప్రజలు ఆదరించి రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించారని, మూడవ సారి కూడా కేసీఆర్ ఆశీర్వాదంతో వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు లక్ష ఓట్ల మెజారిటి వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గత పదేళ్లుగా ప్రజల కష్ట సుఖాల్లో అండగాఉండి కడుపులో పెట్టుకుని చూసుకున్నానని, తెలంగాణ ఏర్పాటు తర్వాతే మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకొని అభివృద్ధికి బాటలువేశానన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం మోటర్లకు మీటర్లు పెట్టాలంటే పెట్టమని తెగేసిచెప్పి తెలంగాణ రైతుల కన్నీరు తుడిచి వారికి రైతుబంధు, రైతుబీమా, అందించిన ఘనత బీఆర్ఎస్‌ప్రభుత్వానిదని, దేశంలోనే అత్యధిక మందికి పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం తమదన్నారు, కష్టపడ్డా కార్యకర్తలకు వచ్చే ప్రభుత్వంలో సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు గడప గడపకు వెళ్లి చేసిన అభివృద్ధితో పాటు ప్రజలకు వివరించి ఓటు అడగలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కమల, జెడ్పిటీసీ సింగ్‌లాల్, మాజీ జెడ్పిటీసీ లు మేడిశెట్టి రాములు, పంతులు, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, వైస్ ఏపీపీ రాజేశ్వరరావు, జెడ్పీ కో ఆప్షన్ సర్వర్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ లు యుగేందర్‌రావు, ఏకాంతం, మాజీ ఎంపీపీ రంగు రజిత, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,ఎంపిటిసి లావణ్య, రాజు,భాస్కర్, సర్పంచ్ లు మహేష్, దేవేందర్, రమేష్, వెంకన్న, ఆయా గ్రామాల ఇంచార్జి లు,మండల సమన్వయ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టు కాల్వకు మళ్లీ గండి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారు మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాలువ గండి పూడ్చివేత పనులను అధికారులు నామమాత్రంగా చేయడంతో, మరల అదే చోట గండిపడడంతో షరా మామూలే అన్నచందంగా మారింది. విషయం తెలుసుకున్న అధికారులు సాగునీటి సరఫరాను నిలిపివేశారు. నవంబరు 1 న దేవాదుల అధికారులు గండి పడిన ప్రదేశంలో మట్టితో పూడ్చివేసి, ఇసుక బస్తాలతో మేటలు వేసి చేతులు దులుపుకున్నారు. కిందిస్థాయి ఆయకట్టు సాగునీటి కోసం మరలా నీటిని విడుదల చేయగా మంగళవారం మధ్యాహ్నం అదే ప్రదేశంలో గండిపడి నీరు చలివాగులోకి మళ్లింది. విషయం తెలుసుకున్న అధికారులు సాగునీటి సరఫరాను నిలిపివేశారు. ఆయకట్టు కింద వేసిన వరి పంటలు పొట్ట దశలో ఉన్నాయని, మరో 15 రోజుల పాటు సాగునీరు అందుతూనే పంట చేతికి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గండి పడిన ప్రదేశంలో నాణ్యత ప్రమాణాలతో పూడ్చివేత పనులను చేపట్టి, ఆయకట్టుకు సాగునీరు అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

14 నుండి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిగ్రీ బీఏ , బీకాం, బీఎస్సీ 3, (మూడవ), 5 (ఐదవ)సెమిస్టర్ పరీక్షలు ఈనెల 14వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 9 నుండి నిర్వహించవలసిన ఉండగా వివిధ విద్యార్థి సంఘాల విజ్ఞప్తి మేరకు ఈనెల 14 నుండి నిర్వహించుటకు కళాశాలలోని అన్ని విభాగాలు అధిపతులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు 9వ తేదీ నుండి 14వ తేదీకి వాయిదా వేసిన విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు.

ఆదానీ, అంబానీల జపం చేస్తున్న పీఎం మోడీ

- ఇంటింటా ప్రచారంలో జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పేద ప్రజలపై ప్రేమ లేదని, ఆదాని, అంబానీలకు ప్రతినిత్యం జపం చేస్తున్నారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి విమర్శించారు. మండలంలోని శాయంపేట, పెద్దకోడపాక గ్రామాలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో రోడ్ షోలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తారని, బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుందన్నారు. పోడుభూములకు పట్టాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. మరల ప్రభుత్వం చేపట్టగానే అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేస్తారని అన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నామని అన్నారు. పూటకు ఒక కండువా మార్చే నాయకులు తమను విమర్శించే అర్హత లేదన్నారు శాయంపేట మండల ప్రజలే తనకు రాజకీయ ప్రవేశం కల్పించారని, ఇక్కడి నుండి జడ్పిటిసిగా గెలపొంది, సీఎం కేసీఆర్ సహకారంతో జడ్పీ చైర్ పర్సన్ గా ఎంపికైనట్లు తెలిపారు. సిరికొండ, గండ్ర మధ్యలో రాజకీయ వర్గ విభేదాలు లేవని, కార్యకర్తలు, నాయకులు అందరూ ఏకతాటిపై పనిచేసి ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అతి త్వరలో సిరికొండ మధుసూదనాచారి ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోసం ప్రచారం చేస్తారని అన్నారు. అనంతరం బిజెపి ఉపాధ్యక్షులు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొడ్డు నాగరాజు, దుంపల శ్రీధర్ రెడ్డిలు ఆమె సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉపసర్పంచ్ సుమన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశ్చిమలో దాస్యంకు పెరుగుతున్న ప్రజా మద్దతు

- బీజేపీ, కాంగ్రెస్‌ల నుండి భారీగా బీఆర్ఎస్‌లో చేరిక
- ప్రతీ ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్





నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు రోజురోజుకు మద్దతుపెరుగు తుంది. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కాంగ్రెస్, బీజేపీల నుండి దాదా పు రెండు వందల మంది కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. ముందుగా వారందరికీ దాస్యం స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నా కుటుంబం లాంటిదని ఎవరికి ఏ ఆపద వచ్చిన కుటుంబ సభ్యునిలా ఆదుకుంటానన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

యువత కోసం క్రీడా క్యాలెండర్

ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి నెలలోనే యువత కోసం క్రీడా క్యాలెండర్ను విడుదల చేస్తానని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి సుమారు 200 మంది యువకులు, నాయకులు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం ఇతర పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పార్టీలో చేరిన యువకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు మార్గనిర్దేశం చేస్తూ వారికి అండగా నిలుస్తోందని ఇన్నాళ్లు కాంగ్రెస్, బీజేపీ పార్టీ యువతను తమ స్వార్థ రాజకీయాలకు వాడుకున్నారని పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి పవన్ తన అనుచరులు దాదాపు 250మంది బీజేవైయం కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.కాంగ్రెస్ నాయకులు కొడకండ్ల సన్నీ తన అనుచరులు 100 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదాకిరణ్, వలససంతోష్, మేఘనాథ్ రాహుల్, గోడిషాల విష్ణు, ఠాకూర్ రోహిత్ సింగ్ బీఆర్ఎస్‌లో చేరారు. 31వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శివశంకర్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్ శివశంకర్, కరు ణాకర్, వేల్పుల రాజేందర్ (చిన్ను) ఆధ్వర్యంలో చేరారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి : చల్లా



నవతెలంగాణ-దామెర

పది ఏళ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దమ్మన్నపేట, ఓటులాపూర్, పసరగొండ, పులుకుర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని మహిళలు మంగళ హారతులతో బతుకమ్మలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల ప్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మన కండ్ల ముందే అవుపిస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత ఎలా అభివృద్ధి చేసుకున్నామో మనందరికీ తెలుసునన్నారు. సంక్షేమ పథకాలలో దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రమే ముందుందని అన్నారు. 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ అంధకారంలోకి నెట్టిందన్నారు. మన సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యతని స్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. పరకాల కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో కూడా తెలవదన్నారు. అలాంటి వ్యక్తి ఎలా అభివృద్ధి చేస్తారని అన్నారు. నర్సంపేట, వరంగల్‌లో గెలువని అభ్యర్థి పరకాలలో ఎలా గెలుస్తాడని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే ఒక నమ్మకం ఒక భరోసా అన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీని నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని కారు గుర్తుకు ఓటు వేసి తనను మ రోసారి ఆశీర్వదించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ కాగితాల శంకర్, జడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, బిల్లా రమణారెడ్డి, బొల్లు రాజు, సర్పంచులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎరుగుతున్న కుల సంఘాల ఆదరణ

పరకాల : టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధితోపాటు వివిధ కుల సంఘాలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను నచ్చే టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్ల ధర్మ రెడ్డి అన్నారు బుధవారం అనుమకొండలోని నివాస క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు పల్లెబోయిన అశోక్ ఆధ్వర్యంలో 100 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి స్వాగతం పలికాప్ అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ వివిధ కుల సంఘాలకు ప్రోత్సాకరంగా ఉంటూ వారు అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను అందించడంతో స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు ముదిరాజ్ సంఘం అభివృద్ధికి పాటుపడి వారి తోడుంటానని రోజు రోజుకో పార్టీలో చేరడంతో ప్రతిపక్షాలకు మేము కూడా పడటం లేదని రాబోయే రోజుల్లో ప్రతిపక్షాలను తరిమికొట్టి హ్యాట్రిక్ దిశలో టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని రాజేష్, గోపాలు, వేణు, నరేష్ తో పాటు నాయకులు సోదర రామకష్ణ, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, మడికొండ శీను, దామ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీడీసీఎల్‌లో అధికారుల లంచావతారం

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పులో చేతివాటం
- డీడీల పేరుతో ఘరానా మోసం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఎన్‌పీడీసీఎల్‌లో విద్యుత్ అధికారుల చేతివాటంతో వినియోగదారులు గుండెలు బాదుకుంటున్నారు. విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్‌ల షిఫ్టింగ్‌ల పేరుతో పెద్ద మొత్తంలో వ సూళ్లకు పాల్పడుతూ వినియో గదారులపై అదనపు భారా న్ని మోపుతూ కార్పొరేషన్ ఆదాయానికి గండికొడుతు న్నట్లు మండలంలో చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే... స్థానికులు, వినియోగదారుల కథనం ప్రకారం మండలంలోని నాగారం సబ్‌స్టేషన్ పరిధి పెంబర్తి గ్రామశివారు ఓ కార్పొరేట్ పాఠశాల ఎదురుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ కోసం విద్యుత్ అధికారులు డీడీ చెల్లించాలని యాజమాన్యాన్ని కోరారు. దీంతో సంబంధిత కార్పొరేట్ స్కూల్ యాజమాన్యం రూ. 70 వేలు విద్యుత్‌అధికారులకు చెల్లించారు. దీంతో ఇదే అదునుగా భావించిన విద్యుత్ అధికారులు ఎటువంటి డీడీ తీయకుండా రాత్రికి రాత్రే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను షిఫ్టింగ్ చేసి చేతివాటం ప్రదర్శించి ఎన్‌పీడీసీఎల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల హసన్‌పర్తి మహాత్మాగాంధీ స్కూల్ సమీపంలో ఓ విద్యుత్ స్తంభాన్ని డీసీఎం ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభంతోపాటు విద్యుత్ లైన్ పూర్తిగా దెబ్బతినడంతో లారీ యజమాని వద్ద డీడీ పేరుతో చేతివాటం ప్రదర్శించి పెద్ద మొత్తంలో చేతివాటం ప్రదర్శించినట్లు సమాచారం. ఈవిషయంలో ఎన్‌పీడీసీఎల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు విచారణ జరిపి వినియోగదారుల వద్ద చేతివాటం ప్రదర్శించి కార్పొరేషన్ ఆదాయానికి గండికొట్టడంలో ఎవరెవరి పాత్ర ఉందో వారిపై చట్టపర మైన చర్యలు తీసుకొని ఎన్‌పీడీసీఎల్‌పై వినియోగదారులకు నమ్మకాన్ని పెంచాలని వినియోగదారులు,, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | నవంబర్ 9, 2023 | www.navatelangana.com

ముదిరాజ్ మహాసభ కడియంకు మద్దతు

- జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ టీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి ముదిరాజ్ మహాసభ మద్దతు ప్రకటించారు. బుధవారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక జిల్లా డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బూర్ల శంకర్, కోల సోమయ్య, బూర్ల శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం : బీఆర్ఎస్



నవతెలంగాణ-లింగాలఘనపురం

నిరుపేద, బడుగు బలహీన ప్రజల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా సిఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని పటేల్ గూడెం క్లస్టర్ లోనీ నవాబుపేట, పటేల్ గూడెం, వడ్డిచర్ల, కోత్తపల్లి,వనపర్తి,నేలపోగుల గ్రామాల్లో గడప గడపకు బీఆర్ఎస్ మ్యేనిఫెస్టో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబడ వర్గాల ప్రజల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు దేవేంద్ర మోహన్ రెడ్డి, జయరాజేశ్వర్, కృష్ణ, స్రవంతి నాగరాజు, శ్రీధర్, గణపతి, ఎంపిటిసిలు సిద్దులు, మంగమ్మ యాదగిరి, రాజిరెడ్డి, మండల ముఖ్య నాయకులు నాగేందర్, రాజు, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యాదగిరి, మల్లేశం, శేఖర్, గంగధర్, విష్ణు శ్రీవారి, వీరయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

భారాసలో చేరిన 50 మంది కాంగ్రెస్ యువకులు...



మండలంలోని చీటూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ యువకులు గ్రామశాఖ అధ్యక్షులు అయిాల రమేష్ ఆధ్వర్యంలో భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షించితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు పి.తిరుమల్, పి.అజయ్, గడ్డం మనోజ్, ఎర్ర ప్రశాంత్, ఎర్ర శ్రవణ్ కుమార్, గడ్డం సందీప్, పసుల అక్షయ్, పుట్టల విష్ణు, ఎర్ర అజయ్, గడ్డం నాగరాజు, చేరిపెల్లి హరీష్, ఎర్ర ఉదయ్, బర్ల మల్లేష్, గడ్డం యాకశ్వమితో పాటుగా 50 యువకులు చేరారు. వారితో పాటుగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దుసరి గణపతి, కె.కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, ఎర్ర కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ ఉన్నారు.

మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలంలోని యశ్వంతాపూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి తదతరులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షురాలు కాముని జయ, ముని బేగం, కూకట్ల సుజాత, గ్రామశాఖ అధ్యక్షులు దాసరి కృష్ణ, యూత్ అధ్యక్షులు దూడల నాగరాజు, గడ్డం రవి, స్వామి, కట్ల కృష్ణ, కాముని శ్రీనివాస్ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-కొడకండ్ల

టిఆర్ఎస్ ఒంటెద్దు పోకడకు విసుగ చెందిన మండలంలోని పెద్ద బాయి తండా సర్పంచ్ వాంకుడోత్ సనీత రమేష్, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, యూత్ సభ్యులు టిఆర్ఎస్‌కి రాజీనామా చేసి పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకుల అరాచకాలు ఎక్కువైనందువల్లే ప్రజలు కాంగ్రెస్‌ని గెలిపించాలనే లక్ష్యంతో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ వాళ్ల భయపడాల్సిన పనిలేదని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పాలకుర్తి నియోజకవర్గంలో యశస్వినిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిర గెలుపు కోసం కృషి చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలో మండలంలోని తీగారం గ్రామంలో బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘనపుర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ కాంగ్రెస్‌ని గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జట్టబోయిన గోపాల్, ఉప సర్పంచ్ కలకోట అనీల్ కుమార్, భాష బోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే పేదల బతుకులు మారతాయి

- ఎర్ర జెండాకు ఓటేసి గెలిపించండి
- ఇంటింటా సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి ప్రచారం



నవతెలంగాణ-జనగామ

కమ్యూనిస్టులతోనే పేదల బతుకులు మారుతాయి అని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జనగామ పట్టణంలోని బాణాపురంలో ఇంటింట విస్తృతప్రచారం నిర్వహించారు.కనుకా రెడ్డికి ప్రజలు మంగళ హారతులుతో స్వాగతంపలికి పూలమాలలు వేసి శాలువతో సత్కరించి ఆదరించారు. ప్రజా సమస్యలే ఎజెండాగా జనగామ నియోజకవర్గంలో పోరాటాలు చేసిన అభ్యర్థి ప్రజల తరఫున పేదల పక్షాన అనునిత్యం ఇళ్ల స్థలాల సమస్యలు శివారు కాలనీల అభివృద్ధి కోసం పోరాడుతున్న సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డికే ఓట్లు వేస్తామని ప్రజలు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ డబ్బు సంచులు, మద్యం బాటిల్లతో ప్రజల ముందుకు వస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీగా నేడు కొనసాగుతున్నాడని, రెండు పర్యాలు ఎమ్మెల్సీగా గెలిచి జనగామ ప్రజలకు ఏమి ఓరుగపెట్టారని ప్రశ్నించారు. ఎన్నడైనా నిరుద్యోగుల, ఉద్యోగుల, ప్రజాసమస్యలు మండలిలో మాట్లాడలేదన్నారు. అలాంటి వారికి ఓటేయడం అంటే దొర గడికి మల్ల బానిసని పంపినట్లే అని అన్నారు. అలాగే అనేక పార్టీలు మారిన కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. చిత్తశుద్ధిగా ప్రజల పక్షాన పోరాడిన సందర్భం లేదన్నారు. అందుకోసం గత30 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమంలో ఉండి విద్యార్థి, యువజన, రైతాంగ, కార్మిక, పేద ప్రజల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నియోజకవర్గ పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన ఉన్న తనను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జనగామ నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు భుకబ్జాలకు తావు లేకుండా అభివృద్ధి కోసం నీతివంతమైన పాలన చేస్తానని కనకారెడ్డి ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, భునాద్రి వెంకటేష్, కంటిస్ మల్లేష్, ఔచర్ల పద్మ, బిట్ల లక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయండి

- బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేయండి
- అవినీతిపరుడుకి బుద్ధి చెప్పుదాం
- కొమ్మూరి గడప గడప విస్తృత ప్రచారం



నవతెలంగాణ-జనగామ

అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ని భూస్థాపితం చేయండి అని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండలంలోని యశ్వంతపూర్, షామీర్పేట, పసురమండ్ల, ఓబుల్‌కేశవాపూర్ తదితర గ్రామాల్లో గడపగడపనా విస్తృత ప్రచారం నిర్వహించారు.కొమ్మూరి ప్రతాపరెడ్డికి మహిళలు యువత కోలాటం బతుకమ్మ డోలు సప్పులతో స్వాగతించి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కుమ్మరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. దళితులను మోసం చేసి సీఎం పదవి పై కేసీఆర్ కూర్చున్నారన్నారు. సాధించుకున్న తెలంగాణలో దళితుడే సీఎం అని చెప్పిన వారిని మోసం చేశాడన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని చెప్పి డబుల్ మోసం చేశారన్నారు. అవినీతి బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగ ప్రకటనలు ఇచ్చినట్లే ఇచ్చి కోట్లలో కేసులు వేయించడంతోపాటు లీకేజీలతో నిరుద్యోగ యువతను పూర్తిగా మోసం చేశారన్నారు. గ్రామాల్లో పాఠశాలలు మూతపడి బెల్ట్ షాపులు అధికంగా వెలుస్తున్నాయని అన్నారు. వేల కోట్ల రూపాయలు కుమ్మరించి పల్లా రాజేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ జనగామ టిక్కను కొనుక్కొని వచ్చారన్నారు.ఇక సీఎం కేసీఆర్‌కు కప్పం కట్టేందుకు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎత్తులు వేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉండగా ఎవరి ఎత్తులు నడవయని అన్నారు.ప్రజలు తమను ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వంమే అన్నారు. ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారని కారు పార్టీ అభ్యర్థికి ప్రజలు బుద్ధి చెప్పి సాగనంపుతారన్నారు.

కర్ణాటకలో గ్యారెంటీలు అమలవుతున్నాయి : కర్ణాటక ఎమ్మెల్యే శ్రీనివాస్ మాన్య

దేశంలో పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీనివాస్ మాన్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జనగామ యశ్వంతపూర్‌గ్రామంలోని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి నిర్వహిస్తున్న ప్రచారంలో కర్ణాటక ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రధానంగా నిరుద్యోగ సమస్యతో యువత అల్లాడుతున్నారన్నారు. బిజెపి ప్రకటించిన సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు నీటి మాటలు అయ్యాయా అన్నారు. ఎన్నికల ముందు కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నేడు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ప్రజల అపోహ పడవలసిన అవసరం లేదని తెలంగాణలో కూడా అన్ని గ్యారెంటీలు అమలు అవుతాయని అన్నారు. తెలంగాణలో మోస పూరిత ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో కొస్తే పేదవారికి అన్ని పథకాలు అందుతాయన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపిటిసి బాలరాజు, నాయకులు శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర్యా,కౌన్సిలర్ వంగాల కళ్యాణి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాములు జయ, ముని బేగం, కుకట్ల సుజాత,గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి కృష్ణ, దూడల నాగరాజు,గడ్డం రవి, స్వామి, కట్ల కృష్ణ, కాముని శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర



నవతెలంగాణ-రఘునాథపల్లి

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ సర్కారేనని, ఒకసారి అవకాశం ఇవ్వండని, మహిళ ఎమ్మెల్యేగా గెలిపించండని అని స్టేషన్‌ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా విజ్ఞప్తిచేశారు. బుధవారం రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, అయ్యవారిగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని విమర్శించారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా మహిళాఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వండి అని, మహిళా సమస్యల పరిష్కారం కోసం మహిళా ఎమ్మెల్యే ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు. కడియం శ్రీహరి అభివృద్ధి ఏం చేయలేదని కేవలం ఎన్కౌంటర్ చేపించారని, డాక్టర్ రాజయ్య దళితులను మోసం చేశాడని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మేకల వరలక్ష్మి నరేందర్,తోటకూర రమేష్ యాదవ్,మంద రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ పటేల్, కవాటి భాస్కర్ యాదవ్, రాజకుమార్, మినుముల యాదవ రెడ్డి, నీలం యువరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రచారం

లింగాలఘనపురం : మండలాధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంతో పాటు గుమ్మడవెల్లి, జీడికల్, రామచంద్రగూడెం,మాణిక్యాపురం గ్రామాల్లో ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మల్లారెడ్డి, కీసర దిలీప్‌రెడ్డి, సర్పంచ్ సాదం విజయమనోహర్, మోహన్, ఎంపిటిసి బిక్షపతి, ఉప్పలయ్య, ఆగయ్య, ముత్తయ్య, బొట్ల మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు బుట్ రెడ్డి రాజిరెడ్డి, రామలింగం, సదానందం, లింగరాజు, సత్యనారాయణ, నర్సయ్య, సాయి మల్లయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేద్దాం



నవతెలంగాణ-కొత్తగూడ

రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మనమందరం కృషి చేద్దాం అని తహసీల్దార్ రమాదేవి, ఎస్సై నగేష్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల అధికారులు, సెక్టోరల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, బిఎల్ఓలు, నెట్వర్క్ షాడో ఏరియాస్ సెక్టోర్ పోలీస్ ఆఫీసర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా దూరప్రాంతాల నుండి వచ్చే అధికారులను రెండు రోజుల పాటు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం గుళ్ళపల్లి శ్రీనివాస్,ఏఓ జక్కుల ఉదయ్, పశు వైద్యాధికారి శ్రీకాంత్‌లతో పాటు రూట్ ఆఫీసర్‌లు, సెక్టోరల్ ఆఫీసర్‌లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో బీఆర్ఎస్‌కు భారీ షాక్



నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగరలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. మండల కేంద్రంలోని ఎస్సీ, యాదవ, ముదిరాజ్ కులస్తులు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లిని ఓడించడానికి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. యశస్వినిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జీ విజయ్‌పాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పూర్ణ చందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, యూత్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, చిలుక సంపత్, సుంకరి అంజయ్య, ఐలయ్య, వెంకన్న, చెరుకు యాకయ్య, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజన్నపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని రాజన్నపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుకొప్పుల శ్రీనివాస్, గ్రామ పార్టీ కార్యదర్శి ధారావతులక్ష్మితో పాటు మరికొందరు రాజీనామా చేస్తున్నట్లు త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు బుధవారం తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు నిర్ణయం తీసుకున్నారు.రాజనపల్లి గ్రామానికి చెందిన నల్లమాస సురేందర్, ధారావత్ రఘు, ధారావత్ విజేందర్, భూక్య రవి, మాజీ సర్పంచ్ ధారావత్ కస్న, గ్రామ పెద్దలు కోమటిరెడ్డి, వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రవి, సూడి మోహన్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సయ్యద్, బాషా, మాలోత్ వీర్య, సూడి వీరన్న, తాళ్లపెల్లి రాజు, ఏనుగ విజేందర్, ధారావత్ రవి, కోరుకొప్పుల రమేష్, నిదానపల్లి సోమేశ్వర్, నిదానపల్లి యాకామ్రం, ఇమ్మిరెడ్డి దేవేందర్, భూక్య కిషన్, ధారావత్ రాజు, ధారావత్ బావుసింగ్‌తోపాటు మరికొంత మంది పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలిపారు.

ముస్లింల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- **కాంగ్రెస్ పాలకుర్తి ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి**



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన సుమారు 60 మంది ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకిరాల హరి ప్రసాదరావు, మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించిందని తెలిపారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారు మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ గుమ్ షావలీ, మహమ్మద్ రహీం ఖాన్, షేక్ బాబా, సయ్యద్ అంజుమ్, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ సాహెబ్, మహమ్మద్ సలీం పాషా, మహ్మద్ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో ఖాళీ అవుతున్న కారు.. హస్తం పార్టీ జోరు

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి , దేవరుప్పుల, పెద్దవంగర, కొడకండ్ల మండలం నుండి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సుమారు 1500 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తొరూరు క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకీ కాంగ్రెస్‌కి వస్తున్న ఆదరణ చూసి పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో దయాకర్ రావు ఓటమి ఖాయమని, దయాకర్ రావుని ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీగా అమలు చేయడంతో పాటు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుండి ఒక సైనికునీ లాగా పని చేయాలని కోరారు.

అభివృద్ధి చేశా... ఓటు అడిగే హక్కు నాకే ఉంది

- **మారుమూల గ్రామాలను కూడా అభివృద్ధి చేసి చూపిన ఘనత నాది**
- **గిరిజనుల పోడు భూములకు పట్టాలిచ్చిన ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి**
- **ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులు చేసి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనకు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉన్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గురిమెల్ల, గౌరారం, బాలాజీపేట, ఉప్పలపాడు, నర్సతండా, బాల్యతండా గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్, జెడ్పీ చైర్మన్ బిందు నాయక్‌తో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. గురిమెల్ల గ్రామపంచాయతీ నుంచి బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ప్రారంభించి ప్రచారంలో భాగంగా గురిమెల్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్, న్యూడెమోక్రసీ పార్టీల నుంచి 35 కుటుంబాలు, కొత్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీలో వివిధ పార్టీల నుంచి 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరిప్రియ నాయక్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వాన్ని దింపుతాం అంటున్న కాంగ్రెస్‌ని ప్రజలంతా ఒక్కటై తగిన గుణపాఠం చెప్పాలని, ఇల్లందులో తనకు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందని ప్రజా వ్యతిరేక విధానాల కాంగ్రెస్‌ని చిత్తుగా ఓడించాలని కోరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. మళ్లీ కారు గుర్తుకు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిద్దామన్నారు. అప్పటికి ఇప్పటికి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించి మరోసారి ఆశీర్వదించి ఈ ప్రాంత ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతు జిల్లా కమిటీ సభ్యులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, ఎంపీటీసీ వజభద్రయ్య, జరుపుల కవిత, సర్పంచ్ తాటి వెంకన్న, వాంగుడోత్ జగన్, ఉపసర్పంచ్ యాదనాల మహేశ్వరి, ముఖ్య నాయకులు, ఏనుగుల ఐలయ్య, బానోత్ మురళీకృష్ణ, బానోత్ శ్రీను, జరుపుల శ్రీను, బాలోతి లక్ష్మణ్, నిమ్మల రామారావు, తేజావత్ మల్సూర్, భుఖ్య రవి, వజ్జ నరసింహారావు, ఇస్లావత్ ఈరన్న, ధరావత్ శివాజీ, దేవి వెంకన్న, మీసాల వెంకటయ్య, వారై యాకుబ్ పాషా, దేవన బోయిన శ్రీను, నక్క వెంకన్న, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను గెలిపించే బాధ్యత నాదే..!

- **గిరిజన, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను గెలిపించే బాధ్యత నాదేనాని మంత్రి సత్యవతి రాథోడ్ కార్యకర్తలకు ధైర్యం కల్పించారు. బుధవారం మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా రెడ్యానాయక్ మంత్రితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కాకతీయ ఎస్టేట్‌లో ఏర్పాటు బీఆర్ఎస్ కార్యకర్తల బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అపన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారిని అదుకుంటున్నారన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని ప్రజలంతా ఆశీర్వదించి కేసీఆర్ మరో సారి పట్టం కట్టాలన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ రాష్ట్రంలో సీనియర్ నాయకుడుని, ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎంతో గానో కృషి చేశాడన్నారు. ఏదో మాటలు చెప్పి పబ్బం గడుపుకోవాలని వచ్చే ఇతర ప్రాంత ప్రతి పక్ష నాయకులను నమ్మి మోసపోవద్దన్నారు. రెడ్యానాయక్‌ను భారీ మెజారీటీతో గెలిపించాలని సర్దిచెప్పిరు. మీకు పాలేరులా పని చేసే నా తండ్రి రెడ్యానాయక్ అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఎంపీ మాలోతు కవిత కోరారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరుపున నిలబడే వారు లేక సూర్యపేట నుంచి రాంచంద్రునాయక్ అనే ఓగొర్రెను తీసుకుచ్చారని ఆరోపించారు. ఈ ఒక్కసారి గెలిపించాలని బిఆర్ఎస్ అభివృద్ధి పనులన్ని చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి మాట్లాడుతూ మీరు నా మీద అనుమానం పెట్టుకోకండి మొదటి టీఆర్ఎస్ పార్టీయేనని తర్వాతనే అందరూ బీఆర్ఎస్‌లోకి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్యానాయక్ గెలుపు కోసం ప్రమాణ పూర్తిగా పని చేస్తానాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూలక నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు రామసహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు డీఎస్ రవిచంద్ర, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్రెడ్డి, జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు,అన్ని మండలాల మున్సిపల్ చైర్మన్లు గుగులోతు సిందూర, వీరన్న, రామడుగు అచ్చుతావు, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- **రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు**

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని పోచారం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నాయకులు కలియ తిరుగుతూ ఎర్రబెల్లికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 30న ఎన్నికల్లో ఓటు వేయడానికి వెళ్లే ముందు ప్రజలు 9 ఏళ్ల నుంచి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఒకసారి గుర్తు చేసుకొని ఓటు వేయాలని సూచించారు. రాజకీయాల్లో లబ్ధి పొందడానికి ప్రతిపక్ష పార్టీలు రోజుకొక అసత్య ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్ పోచారం ఇంచార్జ్ సమ్మయ్య, రైతు కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి మల్లికార్జున్ చారి, పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్న, సర్పంచ్ లక్ష్మీ బాలు నాయక్, మద్దెల శ్రీనివాస్, మద్దెల సారయ్య, కుమార్ యాదవ్, యూత్ కోశాధికారి సుభాష్, చంద్రబోస్, జనార్ధన్, కాలేరు శంకర్, కాలేరు మల్లయ్య, కూకట్ల యాకయ్య, కూకట్ల సతీష్, లింగన్న, నరసింహులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గులాబీ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు

- **దుర్గా ప్రసాద్ నాయకత్వంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు**

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పలువురు అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్‌లు,మాజీ సర్పంచ్‌లు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ముల్కనూరు,సీతంపేట, బిఆర్ఎన్ తండా, చిన్నకిష్టాపురం,పెద్ద కిష్టాపురం సర్పంచ్‌లు వట్టం జానకి రాణీ, బానోత్ లావణ్య, బానోత్ ప్రవళ్లిక, గంగావత్ రుక్మిణీ, గంగావత్ కుంతీ, పోచారం, శేరిపురం ఎంపిటీసిలు మన్నేపల్లి సుగుణాదేవి, బట్టు నాగరాజులతో పాటు మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసిలు సుమారుగా 500 మంది ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కోరం కనకయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోను, నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు కలిసి కట్టుగా పని చేస్తామని చెప్పారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్‌లో టపాసులు కాల్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు జాటోత్ రమేష్, మూడ్ నందు లాల్,మాజీ ఎంపిటీసి డి.ముత్తయ్య, బిఆర్ఎన్ తండా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ రవి,డైరెక్టర్‌లు ఎస్.ప్రవీణ్ కుమార్,ఎ.వెంకటేశ్వర్లు, పి.సత్యనారాయణ, టిఆర్ఎస్‌వి నాయకులు యాకూబ్ పాషా, భూక్య రాంసింగ్,బి.సురేష్,బి.శ్రీను, యం.మంగిలాల్, యం.సైదులు, జి.చాంద్ మాల్,జి.హరి కిషన్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు జి.వెంకటరెడ్డి, బి.హతిరాం, బి.నాగేశ్వరరావు, జగదీష్, శంకర్, సాంబ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రెబల్‌గా..

● ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి పోమనాయక్ నామినేషన్



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు, విశ్రాంత అధ్యాపకుడు పోరిక పోమనాయక్ బరిలో నిలిచారు. బుధవారం ములుగు ఏరియా సివిల్ ఆస్పత్రి నుండి ప్రేమనగర్ వరకు భారీగా మహిళల తో ర్యాలీగా వెళ్లి ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, పీవో అంకిత్‌కు పోమనాయక్ నామినేషన్ పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగామాయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో 23ఏళ్ల ప్రస్థానం ఉందని, కానీ కొందరు కొత్తగా వచ్చిన నాయకుల తీరు అవమానకరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి తనకు అవకాశం ఇస్తానని 2002లోనే సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, తరువాత పరిణామాల దష్ట్యా పార్టీ కోసం కష్టపడుతూ వచ్చానన్నారు. ఎమ్మెల్సీ పదవులు కూడా ఇస్తానన్న సీఎం మాట మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్న ఉద్యమకారులు, సీనియర్ నాయకులను కొత్తగా వచ్చిన వారు పట్టించుకోవడం లేదని అన్నారు. దీంతో విసిగిపోయి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని అన్నారు.



భారీ ర్యాలీతో సత్తన్న నామినేషన్

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు బుధవారం నామినేషన్ వేసేందుకు బుద్ధారం స్వగ్రామంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఇంటికి చేరుకొని బీ ఫామ్ పై సంతకాలు చేసి భారీ ర్యాలీతో గణపురం మండల కేంద్రం చేరుకొని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుండి కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి భూపాలపల్లికి నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. అప్పటికే గ్రామస్తులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ తన ఆరాధ్య దైవమైన శ్రీ రామలింగేశ్వర స్వామి. సాయి బాబా ఆలయంలో పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు. తనకు మద్దతుగా ఇంతమంది కార్యకర్తలు తన స్వగ్రామానికి రావడం ఆనందంగా ఉందన్నారు

కాంగ్రెస్ పార్టీకి చుక్కెదురు

● బీఆర్ఎస్‌లో చేరిన జిల్లా మహిళా అధ్యక్షురాలు



నవతెలంగాణ-మంగపేట

సీతక్క నామినేషన్ వేసిన రోజే కాంగ్రెస్ పార్టీకి చుక్కెదురైంది. ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ బీఆర్ఎస్‌లో చేరింది. బీఆర్ఎస్ ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. పోచంపల్లి శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న బీజేపీకి ఓటు వేస్తే గొడవలు కొనితెచ్చుకున్నట్లేనని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివద్ధి పథంలో దూసుకుపోతోందని, కారు గుర్తుకే ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, వాలీబాబా, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడీష నాగరమేష్ పాల్గొన్నారు.

సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలి

● తెలంగాణ న్యాయవాదుల సంఘం



నవతెలంగాణ- ములుగు

ములుగు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి దయ్యాల సుధాకర్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది బలిదానాలతో ఏర్పడిన తెలం గాణ రాష్ట్రంలో గత రాష్ట్రంలో అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలం గాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలంగాణ న్యాయవాదుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయ్యాల సుధాకర్ యాదవ్ ఆరోపించారు. సీతక్క నామినేషన్ కార్యక్రమానికి బుధవారం న్యాయవాదులు హాజరై అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు. పదేండ్లుగా తెలంగాణలో ఉద్యోగ నియా మకాలు చేపట్టకపోవడంతో లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచ రంగా మారిందన్నారు. కొద్దిపాటి నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు రాసిన విద్యా ర్థుల మానసిక స్థార్యం దెబ్బ తినే విధంగా నోటిఫికేషన్లు రద్దు కావడం జరిగిందన్నారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టిన కాళేశ్వరం సుందిళ్ల,అన్నారం ప్రాజెక్టులు కుంగిపోయి లీకేజీలు జరిగి లక్ష కోట్లు గోదావరి పాలైనట్టు ఆరోపించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న సీతక్కను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్,ధరంసోత్ రామ్ సింగ్, పిల్లి కార్తీక్, దుగ్గి అచ్యుత్ కుమార్, గరిగ అరుణ్ కుమార్, చెరడుపాక అరుణ్,బొడ్డు కిరణ్ కుమార్ గౌడ్, మహమ్మద్ మోబిన్, పెండ్యాల అనిల్ కుమార్, దుబ్బ అనిల్, నాయకులు ప్రభాకర్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి : ఎమ్మెల్సీ పోచంపల్లి

నవతెలంగాణ- ములుగు

చిన్న జిల్లాలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గమనించిన ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ములుగు ప్రాంతాన్ని ప్రత్యేకంగా గుర్తించి జిల్లాగా ఏర్పాటు చేసి గత పదేళ్ళ పాలనలో ఎంతో అభివృద్ధి చేశారని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా అభివృద్ధిని చూసి బీఆర్ఎస అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శాంతి స్థూపం నుండి బస్టాండ్ మీదుగా పలు వీధుల్లో పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించి, కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న అన్ని దుకాణాలకు వెళ్లి బీఆర్ఎస్ మెనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



2018 ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ సీఎం కేసీఆర్ ములుగును ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమి చెందినప్పటికి 9 మండలాలతో కూడిన ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలతో సమానంగా నిధులను, అధికారులను కేటాయిస్తూ అభివృద్ధి చేశారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ములుగు ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏ మాత్రం లేదని అన్నారు. సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ములుగు నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగ జ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ రోడ్ షోలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మీనర్సింహరావు, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్, వెంకటాపూర్ మండల ఎన్నికల ఇన్‌చార్జీ సాంబారి సమ్మారావు, ఎంపీటీసీ గొరె సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్‌కుమార్, నాయకులు సకినాల శశికాంత్, వేములపల్లి బిక్షపతి, పోదెం కృష్ణప్రసాద్, దూడబోయిన శ్రీనివాస్, నాజర్‌ఖాన్, తైరెడ్డి మహేందర్‌రెడ్డి, గజ్జి నగేష్, మేర్గు సంతోష్, దొడ్డిపల్లి రఘుపతి, కాకి పురుషోత్తం, మహేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి : గండ్ర

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

రాష్ట్రంలో సాగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర రమణా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ములకలపల్లి, పిడిసిల్ల, ఎల్లారెడ్డి పల్లె, గుండ్లకర్తి,కాసులపాడు, మెట్టుపల్లి, మొట్లపల్లి, గుడిపాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవకాశవాద రాజకీయాలను చేయడం తనకు రాదన్నారు. నిత్యం ప్రజల్లో ఉన్నా, ప్రజా ఆశీర్వాదంతో మళ్ళీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. చేసిన పనులను చూపిస్తూ ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ కే ఉందని ప్రతిపక్ష పార్టీలు ఏమిచేసాయని, ఏమి చేస్తామని హామీలు ఇస్తూ ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ నాయకులకు జెండా లేదు ఏజెండా లేదు అధికార పార్టీని దూషించడమే పనిగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో గ్రామాల్లో తిరుగుతున్న క్రమంలో ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. కేసీఆర్ గడిచిన పదేళ్లలో రైతుకు వ్యవసాయం ఒక పండుగలా మార్చారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రతి



పథకం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే అమలులోకి వస్తాయన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే రైతు మోటర్లకు మీటర్లు పెడతారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3గంటల కరెంట్ ఇస్తారని, మండల ప్రజలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఒక్కసారి ఓటు వేస్తే 5ఏళ్ళు సేవకుడిగా మీకు పనిచేసి అవకాశం కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి రావు, జెడ్పీటీసీ సదయ్య, పీఏసీఎస్ చైర్మన్ నర సింగారావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, వరంగల్ ఏ ఎంసి డైరెక్టర్ వెంకట్రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : బీఆర్ఎస్





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఊరటం సర్పంచ్ గొంది శ్రీధర్‌తో కలిసి కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలో బడే నాగజ్యోతి అత్యధిక మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుండి గజ్జల పవన్ బీఆర్ఎస్ లోకి రాగా, కండువా కప్పి ఆహ్వానించారు. ఊరట్టం, కొత్తూరు, కన్నెపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తాడిత, పీడిత ప్రజల కోసం ప్రాణాలర్పించిన యోధుడు బడే ప్రభాకర్ అన్న దంపతుల కూతురు బడే నాగజ్యోతిని ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కోరారు. ప్రజలు, ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలకు ఆగం కావద్దని, అభివద్ధిలో భాగం కావాలని సూచించారు. మండల వ్యాప్తంగా కాటాపూర్, వెంగలాపూర్, గోనెపల్లి, తాడ్వాయి మండల కేంద్రం, గంగారం వివిధ గ్రామాల్లో నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఊరట్టం గ్రామ కమిటీ అధ్యక్షుడు గజ్జల మహేష్, ఉప సర్పంచ్ కోరం సమ్మక్క, వార్డు మెంబర్లు నీలం విజయ్, గజ్జల రాంబాబు, ముండ్రాతి రాజు రాజమౌళి, బండారు చంద్రయ్య, దిండి మోహన్‌రావు, నువ్వుశెట్టి రమేష్, పుల్లూరు గౌరమ్మ, ఇంద్రారెడ్డి, అరుణ పాల్గొన్నారు.

గోవిందరావుపేట :

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే మన ముందున్న ప్రధాన లక్ష్యం అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మొట్లగూడం గ్రామం మరియు ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వాసం శివాజీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టునగర్, మోట్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీటీసీ వెలిశాల స్వరూప మండల సమన్వాయ సమితి సభ్యులు బుర్ర సురేందర్ పసరా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి వి లక్ష్మణ్ సీనియర్ నాయకులు మురళి సమ్మయ్య శ్రీను నాగేష్ 100 బూతు కమిటీల సభ్యులు, పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

దయ్యాల వాగులో వ్యక్తిగల్లంతు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలోని దయ్యాల వాగులో బుధవారం వ్యక్తి గల్లంతయినట్లు ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. దయ్యాలవాగు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి ఈతకు వెళ్లి గల్లంతయినట్లు అక్కడ ఉన్న స్థానికులు తెలిపారని అన్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే రిస్క్ టీం ను స్థానిక మత్స్యకార సంఘం సభ్యులను పిలిపించి గాలించినా ఫలితం లేకపోయిందని అన్నారు. సాయంత్రం చీకటి పడటంతో గాలింపు నిలిపి వేయడం జరిగిందని, తిరిగి గురువారం ఉద యం గాలింపు చర్యలు చేపడతామని అన్నారు.

గుడుంబా విక్రయదారులు బైండోవర్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సూరారం, పెద్దంపేట గ్రామాలకు చెందిన నలుగురు గుడుంబా విక్రయిస్తున్నారని, వారిని బైండోవర్ చేసినట్టు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. బుధవారం తాసిల్దార్ లక్ష్మీరాజయ్య ఎదుటు వారిని హాజరపరిచారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మళ్లీ గుడుంబా విక్రయిస్తే లక్ష రూపాయలు జరినామా విధించి జైలుకు పంపుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రఘు, సిబ్బంది ఉన్నారు.

గుడుంబా నిర్మూలనకు కృషి చేయాలి : డీఎస్పీ రాములు

నవతెలంగాణ-చిట్యాల

గుడుంబా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి డీఎస్పి రాములు అన్నారు. బుధవారం మండలంలోని అందుకుతండా గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి రాములు మాట్లాడుతూ గుడుంబాతో పేదల కుటుంబాలు సర్వం కోల్పోతున్నాయని, గుడుంబా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామానికి అపరిచితులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐ వేణు చందర్, ఎస్సై రమేష్, చిట్యాల సర్కిల్ ఎస్సైలు శ్రీకాంత్, మాధవ్, సాంబమూర్తి, సుధాకర్, శ్రీధర్, సిఆర్పిఎం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ చేరిక



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కుంభం పద్మ-మహేష్ రెడ్డి, ఒడేటి లచ్చిరెడ్డి, కృష్ణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో బుధవారం చేరారు. వారికి ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, ఎంపీపీ రాణి భాయ్, సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్న తిరుపతి రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు కడార్ల నాగరాజు, హరీశ్, శ్రీకాంత్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.



తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా సీహెచ్ రామారావు

- భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి డీసీఓ శైలజా

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎట్టకేలకు తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా చెప్యాల రామారావుకు బాధ్యతలు అప్పజెప్పినట్లుగా భూపాలపల్లి ఇన్‌చార్జి డీసీఓ శైలజ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు బాధ్యతలు చేపట్టిన రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న సంవత్సర కాలంలో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచేలా చేస్తామన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందిస్తామన్నారు. సిబ్బంది తప్పిదంతో సంవత్సరంపాటు సస్పెన్షన్‌లో ఉన్నదని, గౌరవ కోర్టు ఉత్తర్వులతో బుధవారం తిరిగి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ప్రకటించారు.

సి-విజిల్ యాప్ పై అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సీ-విజిల్ యాప్ పై రాజకీయ పార్టీలు గ్రామస్థాయి వరకు అందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. సి-విజిల్ యాప్ ద్వారా తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఓటర్‌లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని అన్నారు. తద్వారా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రజలు సి-విజిల్ యాప్‌ను ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దష్టికి తీసుకురావాలని అన్నారు. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాలు అనుమతి తీసుకోవాలన్నారు. నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. ఒక్కో అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి : సీఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్వచ్ఛందంగా స్వేచ్ఛతో ఓటు హక్కును వినియోగించుకోవాలని పస్రా సీఐ శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం సోమలగడ్డ గ్రామాలలో ఎస్ఐ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, సీఆర్పీఎఫ్ జవాన్లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శంకర్ గ్రామస్థులతో మాట్లాడుతూ... వివిధ రాజకీయ పార్టీల నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు గురి కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీస్‌లను సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఎస్ఐ షేక్ మస్తాన్ మాట్లాడుతూ గ్రామంలో గుడుంబాను అరికట్టాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు.



ఉత్తీర్ణతను దృష్టిలో ఉంచుకోవాలి

- ఏటీడీఓ దేశి రామ్ నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పదవ తరగతి ఉత్తీర్ణతను దృష్టిలో ఉంచుకొని స్టడీ డ్యూటీ చేయాలని ఏటీడీవో దేశీ రామ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కర్లపల్లి ఆశ్రమ పాఠశాలను దేశీ రామ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు 100 డేస్ ప్రోగ్రాం సక్రమంగా నిర్వహిస్తున్నారా అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తి శ్రీనివాస్‌ని అడిగి తెలుసుకున్నారు. సెలవు రోజుల్లో టర్మ్ డ్యూటీలు ఉపాధ్యాయులు చేయాలని చెప్పారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ బాలుకు సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్, స్టోర్ రూమ్ పరిశీలించారు. 10వ తరగతి ఉపాధ్యాయులకు లెస్సన్ ప్లాన్, టీచర్ డైరీ కచ్చితంగా ఉండాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ను పాఠశాల కు సంబంధించిన అన్ని రికార్డులను అడిగి పరిశీలించారు. విద్యార్థులు 10/10 జీపీఏ తీసుకురావాలని సూచించారు.

ములుగు ప్రజల ఆత్మగౌరానికి ..

దొర అహంకారానికి మధ్య జరుగుతున్న పోటీ

- మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క





నవతెలంగాణ- ములుగు

ములుగు ప్రజల ఆత్మగౌరానికి .. దొర అహంకారానికి మధ్య జరుగుతున్న పోటీ అని, ఎన్నికలప్పుడు ఓటుకు రూ.10వేలు పంచే పార్టీలు కావాలో 5 ఏళ్లు మీ ఆడబిడ్డగా పని చేసే ఎమ్మెల్యే కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. అసెంబ్లీలో ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ నేతలు తనను ఓడించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. బుధవారం ములుగులో గట్టమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన అనంతరం సమీపంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అక్కడి నుంచి ములుగు వరకు భారీ ర్యాలీ నిర్వహించిన సీతక్క కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు తానూ అమ్ముడు పోవాలంటే ఎప్పుడో 40కోట్లకు అమ్ముడు పోయేదానినని, కానీ కడుపున పెట్టుకొని చూసుకున్న ప్రజల సేవకోసం తాను పోరాటం చేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రజాసేవ కోసం మీ ముందుకు వస్తున్న తనను చంపుకుంటారో, సాదుకుంటారో మీరే నిర్ణయించుకోవాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గతంలో సర్పంచ్‌గా, జడ్పీ వైస్ చైర్మన్‌గా పదవిలో ఉన్నారని, ఎన్ని సార్లు ఆ మండలంలో తిరిగారో.. ఎమ్మెల్యేగా తాను ఎన్ని సార్లు ప్రజలవద్దకు వచ్చానో ఆలోచించాలన్నారు. ములు గులో తనను ఓడించేందుకు తిరిగేవాళ్లు భూ, ఇసుక, ఎర్ర మట్టి, లిక్కర్ మాఫియా లీడర్లేనని ఘాటు విమర్శలు చేశా రు. కేసీఆర్, కేటీఆర్‌ల బినామీలే ఇక్కడ పనిచేస్తున్నార న్నారు. అసెంబ్లీలో కరోనా సమయంలో ప్రశ్నించినందుకే తాను టార్గెట్ అయ్యయాని, ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజల కోసం తాను త్యాగాలకు కూడా సిద్ధమేనన్నారు. ఎమ్మెల్యే పదవి బిజినెస్ కాదని, సేవ కోసం తాను పోరాటం చేస్తు న్నాన్నారు. పోడు పట్టాలను కొందరికే పంచిన బీఆర్ఎస్ ప్రభుత్వం కులాల మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెడు తోందని విమర్శించారు.

సీతక్కకు గొర్రె, గొంగడిని బాహూకరించిన యాదవులు

ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ డాక్టర్ సీతక్క నామినేషన్ అనంతరం ఏర్పాటు చేసిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో యాదవ నేతలు ఎమ్మెల్యే సీతక్కకు గొర్రె గొంగడిని బహుకరించి ఎన్నికల్లో సీతక్క గెలుపు కోసం మా సత్తా ఏంటో చాటుదామని పిలుపునిచ్చారు.

సీతక్క వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, హరీష్, సీతక్క కుమారుడు సూర్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, రేవంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



డీఎస్పీ తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద బుధవారం సాయంత్రం కాటారం డీఎస్పి రామ్ మోహన్‌రెడ్డి తనిఖీలు చేపట్టారు. వాహనాలు, చెక్ పోస్ట్ ను ణికీ చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అసాంఘిక శక్తులకు, డబ్బు మద్యం అరికట్టడానికి రాష్ట్ర ఎన్నికల అధికారి, డీజీపీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దావఖానాలను తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూధన్ ఆదేశాల మేరకు సంయుక్త మండలాలు పలిమెల, మహాదేవ్ పూర్ లోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి అంబట్ పల్లి, పంకెన పల్లె ధవాఖానలను వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సందర్శించారు. ఇమ్యూనైజేషన్ తనిఖీ చేసి వివరాలను సేకరించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్య క్రమం లో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అన్వేషణ ఉమాదేవి, డాక్టర్లు రాజేష్ ఖన్నా విజయకుమార్, రఘురాం హెల్త్ సూపర్వైజర్ మసుకలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. వారం రోజులపాటు మండలంలో వివిధ గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద సుమారు రూ. 8 కోట్లు ఖర్చు చేసిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందంతో ఆడిట్ నిర్వహించారు. సామాజిక తనిఖీలో వెల్లడైన అవకతవకలకు సంబంధించి ప్రజా వేదిక ద్వారా తెలుపగా ప్రిసైడింగ్ అధికారి బాధ్యులైన సిబ్బందిపై మొత్తంగా రూ.194000 రికవరీ/ పెనాల్టీ విధిస్తూ ఆదేశించారు. సిబ్బందికి సంబంధించిన రికవరీ/ పెనాల్టీ ఉత్తర్వులు త్వరలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి జారీ చేస్తామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి అవినాష్, అడిషనల్ డీఆర్డీఓ, జిల్లా విజిలెన్స్ ఇన్‌చార్జి అధికారి రుబీనా బేగం, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్ సింగ్, ఎంపీడీవోలు శంకర్ నాయక్, రవీందర్, ఏపీవోలు రమేష్, కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు పథకాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సూరారం బ్రాంచ్ ఆధ్వర్యంలో రాపల్లి కోట గ్రామంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత వారిచే బ్యాంకు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రైతులకు క్రాఫ్ లోన్, పొదుపు మహిళలకు పొదుపులోను, ఎడ్యుకేషన్ లోన్, హౌసింగ్ లోన్, వాహన లోన్ తదితర సామాజిక భద్రత పథకాలపై, నగదు రహిత లావాదేవీలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్‌అనిల్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్, కళాజాత బందం ఎం విజయ్ చిరంజీవి, మెజీషియన్ విష్ణు, డప్పు ప్లేయర్, రైతు సంఘాలు, పొదుపు సంఘాల లీడర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్ సభ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంథనిలో ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరైన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు బారీగా తరలివచ్చి సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి బీఆర్ఎస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి ఇరువై ముప్పై వేల మంది మాత్రమే వస్తారని అంచనా వేశామని, కానీ అరవై వేలకు పైగా ప్రజలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఎంతో కష్టపడి సభకు తరలివచ్చారని అన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి సభ సక్సెస్‌లో బాగస్వాములయ్యారని ఆయన కొనియాడారు. సీఎం కేసీఆర్ సభకు బారీగా తరలి రావడం, ప్రజలను సమీకరణకు కషి చేసిన పార్టీశ్రేణులను ఆయన అభినందిస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఉదారత



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని టాసర్ కాలనీకి చెందిన గుండ్రాల రాజేశ్వరి వీరికి ఒక కొడుకు సాయి (16) రాజేశ్వరి భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. అప్పటి నుండి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు కనీసం ఉండటానికి ఇల్లు లేని పరిస్థితి. ఇటీవల వాళ్ళ పరిస్థితి దయనీయంగా మారడంతో వారి కొడుకు సాయి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి తక్షణ సహాయం కింద రూ.3000 ఒక రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది. వారు ఇల్లు కట్టుకోవడానికి ఇటుకలు గాని సిమెంట్ గాని ఇప్పిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. దాతలు ముందుకు వచ్చి సహాయక సహకారాలు అందించాలని కోరారు ఫౌండేషన్ యూత్ ఇన్‌చార్జి చింత రాజు మస్క శంకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



మండలంలో జోరుగా 'రాజకీయం..'

నవతెలంగాణ-గోవిందరావుపేట

నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో మండలంలో రాజకీయ ప్రచా రం వేగం పుంజుకుంటుంది. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క నామినేషన్ సంద ర్భంగా మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. తరలిన ప్రజా బలాన్ని బట్టే మండలంలో మళ్లీ కాంగ్రెస్కు మెజారిటీ తప్పదని రాజకీయ ప్రముఖులు అంచనాలు వేస్తున్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తొలి విడత ప్రచారాన్ని పూర్తిచేసి ప్రచారంలో మిగతా పార్టీల కంటే ముందంజలో ఉన్నారు. ఈ దశలో ఆలస్యంగా టికెట్ చేజిక్కించుకున్న బిజెపి నేత డాక్టర్ ప్రహ్లాద్ వేగంగా పావులు కదుపుతూ తనదైన ముద్ర వేసుకుంటున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రహ్లాద్ పరిస్థితులను బట్టి ప్రజలను ఓటర్లను ఆకర్షించుకుని మ్యాచ్ తారుమారు చేసే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి అని పలువురు అభిప్రాయప డుతున్నారు. మాజీ మంత్రి చందూలాల్ హయాంలో లబ్ది పొందని కుటుంబం అంటూ మండలంలో ఉండకపోవచ్చని వారిలో సగం మంది విశ్వాసం వ్యక్తం చేసిన ప్రహ్లాదుకు కూడా భారీ మెజారిటీ వస్తుందని అనుభవజ్ఞులైన కొందరు ఓటర్లు అంటున్నారు. కమ్యూనిటీ పరంగా కూడా ప్రహ్లాద్ ప్రభావం చూపించవచ్చని పేర్కొంటున్నారు. మాజీలను డఆఆర్ఎస్ నాయకులను కలుపుకుపోతూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త అయినప్పటికీ పాత నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విస్తత ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. వారం రోజులుగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పూర్తిస్థాయిలో నిమగ్నమైపోయారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి పర్యటనతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఈసారైనా మండలంలో మెజారిటీ సాధించాలన్న లక్ష్యంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ల పర్వం ముగిసేటప్పటికీ మండలంలో రాజకీయ పర్వం మరింత వేగాన్ని పొంజుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభావం ప్రాబల్యము అంతం తమాత్రంగా ఉన్న మిగతా పార్టీలు కూడా తామేమి తక్కువ తినలేదన్నట్టుగా ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. గెలుపు కన్నా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్న పరిస్థితి.

పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో...

నామినేషన్ల పర్వంలో భాగంగా బుధవారం మండలంలోని పసర గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది కార్యకర్తలు ఉదయం పూటనే కాంగ్రెస్ కార్యాల యానికి చేరుకొని ములుగు లో సీతక్క నామినేషన్ దాఖలుకు పెద్ద సంఖ్యలో కదలి వెళ్లారు. భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ పర్వం కార్యకర్తల్లో నూతన జోష్ నింపుతోందని స్థానిక కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. మంత్రి అజ్మీర చందూలాల్ పై గత ఎన్నికలలో 22 వల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించిన సీతక్కకు ఈసారి 50వేల పైచిలుకు మెజారిటీ వస్తుందని సీనియర్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం నియోజకవర్గాన్ని వంటి చేత్తో శాసించిన మంత్రిని ఓడించిన సీతక్క ఈసారి సునాయాసంగా విజయాన్ని అందుకుం టుందని తెలుపుతున్నారు.

కారు స్పీడ్ ముందు అన్నీ బలాదూర్.. : ఎంపీపీ

మండలంలో కారు స్పీడ్ ముందు మిగతా పార్టీలన్నీ బలాదూరే అని వైస్ ఎంపీపీ, పీఏసీఎస్ డైరెక్టర్ సూది రెడ్డి స్వప్న లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపల్లిగూడెం బొల్లేపల్లి తాతయ్య పల్లి గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని అన్నారు. ములుగు గడ్డపై గులాబీ జెండా ఈసారి ఎగురుతుందని అన్నారు. ఇప్పుడు ఉన్నవారికి ఎన్నిసార్లు అవకాశం ఇచ్చిన అభివద్ధి జరగదని రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉంటేనే అభివద్ధి సాధ్యమని అన్నారు.

చల్వాయిలో కారు దే జోరు...

మండలంలోని చల్వాయి గ్రామంలో కారు ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామ కమిటీ అధ్యక్షుడు నామ్ పూర్ణ చందర్ మరియు సర్పంచ్ ఈసం సమ్మ య్య ఆధ్వర్యంలో 5వ రోజు ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ప్రభుత్వం గత రెండు పర్యాయములుగా అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రస్తుత మేనిఫెస్టో కార్యాచ రణను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అభివద్ధి నిరాటంకంగా కొనసాగాలన్న బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. మండల అధికార ప్రతి నిధి బురెడ్డి మధుసూదన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్1 పిన్నింటి మధుసూదన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ 2 రేండ్ల శ్రీనివాస్, ఉప్పతల కోటి, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, రైతు కో ఆర్డినేటర్ బొల్లం ప్రసాద్,గ్రామ ప్రధాన కార్యదర్శి బైకని ఓదెలు, మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, గూడూరు శ్రీనివాస్ మాజి మండల ప్రధాన కార్యదర్శి, గ్రామ ఉపాధ్యక్షులు కొంపల్లి కష్టారెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ పెంచిన బీజేపీ ...

అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి ఆలస్యంగా ప్రకటితమైన బిజెపి పార్టీ వేగంగా ప్రచారాన్ని కొనసాగిస్తోంది. దీనిలో భాగంగా బుధవారం బీజేపీ ఎన్నికల కార్యాలయాలను గోవిందరావుపేటలో, పస్రా చౌరస్తాలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహల్లాద్ సమక్షంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం లాంచనంగా ప్రారంభించారు. తక్కలపల్లి దేవేందర్ రావు, కర సాంబశివరెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి రుద్రారపు సురేష్ సంసోత్ రాజన్న నాయక్, చంద జ్యోతి, మెరుగు సత్యనారాయణ ఎదునూరి రమేష్ కొత్త సుధాకర్ రెడ్డి బూరుగుల చంద్రమౌళి , నీరటి కుమార్ రవిశంకర్ శ్యామల, శ్రీనివాస్, దావుల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నేడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 39 వర్ధంతి సభను ములుగు జిల్లా కేంద్రంలో మరియు ఇతర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్ రెడ్డి (ప్రసాద్ అన్న) అన్నారు. బుధవారం మండ లంలోని పసర గ్రామంలో ప్రసాద్ అన్న మీడియాతో మాట్లాడారు. చంద్ర పుల్లారెడ్డి ఎత్తి పట్టిన ప్రజా ఉద్యమాల విప్లవోద్యమాల ప్రజా ప్రతిఘటన ఉద్య మాల నిర్మాణ పతాకాన్ని చేపట్టి విప్లవ సాధన కొరకు అంకితం అవుదామని అన్నారు. తొలి కమ్యూనిస్టు యోధులు అమర నాయకులందరూ ఎత్తి పట్టిన అరుణ పతాకాన్ని చేబుని నూతన ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యానికి ప్రతి ఒక్కరం అంకితం అవ్వాలని అన్నారు. జనతా ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు భారతదేశం యొక్క అవ్నాత్యాన్ని నిలబెట్టడం కొరకు పూర్వం వైపు సాగిపోవటం కొరకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజా పోరా టంలో అసువులు బాసిన కామ్రేడ్స్ బత్తుల వెంకటేశ్వరరావు, నీలం రామ చంద్రయ్య, పి రామ నరసయ్య, సామ అంతి రెడ్డి (సత్తన్న) మధుసూదన్ రాజ్, వినోద్ అన్న (పురుషోత్తమ రాజ్) దుబ్బాక సంజీవరెడ్డి, ఎంబి ప్రసాద్, కంది రాజారత్నం, పంచాది కష్ణమూర్తి, ఆదిభట్ల కైలాసం, వేంపటాపు సత్యం, పాణిగ్రాహి, పంచాది నిర్మల, గణపతి తదితరులకు ఈ సందర్భంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన స్వామి భానోత్ నరసింహ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు

పాటకు జై....ప్రచారానికి సై

ప్రత్యేక గీతాలతో హెూరు

పార్టీ అభ్యర్థుల ప్రత్యేక పాటలు రికార్డింగ్

ఓటర్లను ఆకర్షించేలా వ్యూహాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో రాజకీయ పార్టీల సందడి షురువైయింది. గోడ రాతలు, పోస్టర్లు, సభలు, సమా వేశాలకు తోడుగా ప్రత్యేక గీతాలతో పార్టీలు అభ్యర్థుల గుణ, ఘనాలు, హామీలు,పథకాల వంటి వాటితో ప్రత్యేక పాటలను రికార్డింగ్ చేయించారు. జనాల మధ్య పాటల్ని పెద్ద లౌడ్ స్పీకర్లతో పెడుతున్నారు. విభిన్నమైన ప్రచార సాధనాలు వినియోగిస్తున్నారు. ప్రచార పర్వాన్ని ఉధతం చేశారు.ప్రధాన రాజకీయ పార్టీలతోపాటు ఆయా అభ్యర్థులు తమ పార్టీల పథకాలను గుర్తు తెచ్చేలా పాటలను ప్రత్యేకంగా కంపోజ్ చేయించి రికార్డు చేశారు.

ఆయా రాజకీయ పార్టీలు డిజె సౌండ్ బాక్స్‌తో కూడిన ఆకట్టుకునే రీతిలో వినూత్నంగా సంగీతంతో కూడిన పాటలతో హెూరెత్తిస్తున్నారు.ఎల్ఈడి తెరలపై పార్టీ అభ్యర్థుల హామీలు,మేనిఫెస్టో,నేపథ్యం చాటే చిత్రాలు, వీడియోలతో బ్యాగ్రౌండ్‌లో పాటలను ఆసక్తి పెంచేలా తయారు చేస్తున్నారు. ఇప్పటికే డిజెతో కూడిన ప్రత్యేక వాహనాల్లో పాటల సందడి మొదలైంది. పార్టీ కోసం అభ్యర్థి కోసం రాయించిన పాటలను వినిపిస్తూ ఓటర్లను ఆకట్టుకునేలా ప్రయత్నం చేస్తున్నారు.

కళాజాత బృందాలు బిజీబిజీ...

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థులు బరిలో ఉంటున్నారు. ఒక్కొక్క పార్టీకి మూడు కళాజాత బందాలు అవసరం ఉంటున్నాయి. నియోజకవర్గంలో ఒక్క బందం అభ్యర్థి వెంటా మిగతా రెండు బందాలు ఇతర మండలాల్లో ప్రచారం నిర్వహించడానికి కార్యాచరణ చేస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకుంటు ప్రవేశ పెట్టిన పథకాలు ఇచ్చే హామీలు ప్రజల్లోకి చేరువ చేసేందుకు కళాజాత బందాలు శ్రమించనున్నాయి.స్థానిక భాషలో అర్థమయ్యేలా బందాలు పాటలు గాత్ర రూపంలో పని చేయనున్నాయి.ఇందుకు జానపద కళాకారులు బందాలను ఆయా పార్టీలు ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నాయి.రానున్న 20 రోజుల పాటు ఉధతంగా ప్రచారం జోరు కనిపించనుంది.



గ్రామాల్లో ప్రచార సందడి....

గ్రామాల్లో ప్రచార పర్వం ఊపందుకుంది. మంథని నియోజకవర్గంలో 9 మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రచారం మొదలైంది. డిజె సౌ%శీ%డ్ బాక్స్ తో కూడిన అభ్యర్థులు పార్టీలకు సంబంధించి ప్రచార హెూరు ఎక్కడికక్కడ కనిపిస్తోంది.నియోజకవర్గంలో ప్రదానంగా మూడు పార్టీలతో కూడిన ప్రచారం గ్రామాల్లో సందడి నెలకొంది.

అసమర్ధత పాలనకు చరమగీతం పాడాలి : ఆకునూరి మురళి

నవతెలంగాణ-రేగొండ

అవినీతి, అసమర్ధ పాలనకు శరమగీతం పాడాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర కన్వీనర్, రిటైర్డ్ కలెక్టర్ ఆకునూరి మురళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో టిఎస్ డి ఎఫ్ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య యాత్ర నిర్వ హించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆకునూరి మురళి మాట్లాడుతూ తెలంగాణలో దొరల పరి పాలన, కుటుంబ పాలన నడుస్తుందని అన్నారు. తెలంగాణలో కేజీ టు పీజీ విద్యను అందిస్తానని, ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిం చారని అన్నారు. లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే నాలుగేళ్ల కూడా పూర్తికాకుండానే కూలిపోయిందని ఆరోపించారు. మూడోదఫా బి ఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతులకు మిగిలేది కన్నీళ్లేనని అన్నారు. రాష్ట్రంలో ఇసుక, ఖనిజ, భూ వ్యాపారాలు, వైద్య విద్య వ్యాపారాల్లో ఎమ్మెల్యేలు ముందుండి లక్షల కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మిగతా రాష్ట్రాలలో పంటలకు బీమా సౌకర్యం కల్పిస్తే తెలంగాణలో మాత్రం బీమా కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 72 వేల కోట్ల నల్లధనాన్ని తీసుకువస్తానన్న ప్రధాని నరేంద్ర



మోడీ ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని అన్నారు. కానీ 16 లక్షల కోట్ల రూపాయలను బడా బాబులకు మాఫీ చేసి సామాన్యులకు మొండి చేయి చూపించారని అన్నారు. టీఆర్ఎస్, బిజెపి పార్టీలో మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్లు వినాయక రెడ్డి, లక్ష్మీనారాయణ, పద్మజ, రమా, ఎన్నారై రాందాస్, వెంకటనారాయణ, గోవర్ధన్ పాల్గొన్నారు.

అహంకార పూరిత నిర్ణయంతో అనర్థం

మహాదేవపూర్ :

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అహంకార పూరిత నిర్ణయంతో కెసిఆర్ అనర్ధానికి నాంది పలికి లక్ష కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి విమర్శించారు. బుధవారం జాగో మేలుకో తెలంగాణ డెమోక్రటిక్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు ఆయన వచ్చారు. బ్యారేజీ పొంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మహాదేవపూర్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్ల మాట వినకుండా కేసీఆర్ అహంకార పూరిత నిర్ణయం నేడు భారీ నష్టానికి దారి తీసింది అన్నా రు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కంటే కేసీఆర్ పాత్ర చాలా ఉందని తొందరపాటు నిర్ణయాలతో బ్యారేజ్ ఫెయిల్ అయింది అన్నారు. ఎలా చూసినా ఈ ప్రాజెక్టు కరెక్ట్ కాదని ఎకరం పంటను నీటితో తడపాలంటే 50వేల రూపాయలతో పాటు వివిధ ఖర్చులకు మరో రూ.50 వేలు రూపాయలు అవుతుంద న్నారు. ఇలాంటి ఫెయిల్యూర్ ప్రాజెక్ట్ నిర్మించి లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని అన్నారు. ప్రస్తుతం ఒక బ్లాక్ కుంగిందని రాబోయే రోజుల్లో మరికొన్ని బ్లాకులు పొంగిపోయే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా నిపుణులతో పరిశీలించి మళ్లీ నిర్మించాల లేదా అని ఆలోచిం చాలని అన్నారు. 36 లక్షల ఎకరాలకు నీరందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం లక్ష ఎకరాలకు నీరు అందించిన దాఖ లాలు లేవని అన్నారు. దీన్ని ఇక్కడికి ఆపేసి మరో మంచి ప్రాజెక్టును డిజైన్ చేసే అవసరం ఉందని అన్నారు.

కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుషాపూర్ గ్రామ శివారు లో కొనసాగుతున్న కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్నను వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ జిల్లా నాయకుడు రాజు డిమాండ్ చేశారు. వివరాల్లోకెళితే కాటారం మండల కేంద్రానికి చెందిన పస్తం హవీలా స్థానిక కస్తూర్బా గాంధీ పాఠ శాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి చదువుతున్నదని ఈనెల 6న భవనం పై నుండి జారిపడిన్నట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు.

బుధవారం బాధితురాలు తల్లితం డ్రులు బంధువులు పాఠశాల ఎదుట ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భవనం పై నుండి జారిపడిన విద్యార్థినిని వైద్యం కొరకు ఆసుపత్రికి తరలించకుండా నిర్లక్ష్యం వహించారని, భవనం పై నుండి పడగా రెండు కాళ్లు విరిగిపోయి, నడు ముకు బలమైన గాయాలైనట్లు వైద్యులు తెలిపా రన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు న్న స్పె షల్ ఆఫీసర్‌ను విధుల నుండి తొలగిం చాల న్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా నాయకు డు రాజు మాట్లాడుతూ విద్యార్థిని హవీలా పాఠ శాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదానికి గురైందని, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సమాచా రాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు చేరవే యకుండా గోప్యంగా ఉంచి, తల్లిదండ్రులు వచ్చేవరకు వైద్య పరీక్షలు చేయించకపోవడం దారుణం అన్నారు. విద్యార్థినికి వైద్య ఖర్చులు యాజమాన్యమే చెల్లిం చాలని అన్నారు. పాఠశాల ముందు ధర్నా సమా చారం తెలుసుకున్న తహసీల్దార్ మంజుల, ఎస్ఐ గట్ల సుధాకర్ సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకొని విద్యార్థినికి న్యాయం జరిగేలా చూ స్తామనడంతో ధర్నాను విరమింప చేశారు. కార్యక్ర మంలో విద్యార్థిని తల్లిదండ్రులు, కుల సంఘాల నాయకులు,ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం ...



నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీతోనే పేదల అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ అంగడి మైదానంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి నామినేషన్ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు తగిన గుర్తింపు లేదని బీజేపీ అధికారంలోకి రాగానే బీసీ ముఖ్యమంత్రిని చేయడం జరుగు తుందని తెలిపారు. కెసిఆర్ ధాన్యం కొనుగో లులో కటింగ్ పేరుతో దోచుకుంటున్నారని ఆరోపించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తామని తెలిపారు. విద్యా, వైద్యం ఉచితంగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్టేనని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని అన్నారు. చదువుకున్న విద్యార్థులు ప్రవళిక ముత్యాల శంకర్ లాంటి నిరుద్యోగ యువకులు చావుకు కేసీఆర్ కారణమని అన్నారు. కేంద్ర నిధులతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ మేమే అభివద్ధి చేస్తున్నామని చెప్పడం సొమ్మొకడిది సోకు ఇంకొకడిది అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. భూపాలపల్లిలో మీ ఇంటి ఆడబిడ్డ చందుపట్ల కీర్తి రెడ్డిని దీవించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అనంతరం బీజేపీ భూపాలపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు పరిపాలించిన 70 శాతం ఉన్న బీసీలను ఎవరు పట్టించుకోలేదని మండిపడ్డారు బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాల 4000 మంది ఆత్మహత్యలు ,4000 స్కూలు మూతపడ్డాయని, ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరు రోడ్డున పడ్డారని అన్నారు ప్రతి ఒక్కరి పేరు మీద లక్ష రూపాయల అప్పు చేశారని అన్నారు. ఇద్దరు గొర్రెలు వారి స్వలాభం కోసం జిల్లా కేంద్రంలో నాలుగు రోజులపాటు 144 సెక్షన్ అమలు చేశారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన రమణారెడ్డి ఇప్పటివరకు రెండుసార్లు గెలిచాడని అతడు గుట్టలను ఆక్రమించుకుంటున్నదని, అతని పేరు వెంకటరమణ రెడ్డి కాదని గుట్టల రమణ రెడ్డి అని అభివర్ణించారు. ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని, భూపాలపల్లికి రైల్వే లైన్ తెస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షుడు కర్జం యుగదీశ్వర్, నాయకులు పివిఎన్ మాధవ్,సన్నే ఉదయ్ ప్రతాప్, వడ్డేపల్లి రాంచందర్,నాగపూరి రాజమౌళి గౌడ్,వెన్నంపల్లి పాపయ్య,చదువు రామచంద్ర రెడ్డి,జన్నే మొగిలి,దేవు సాంబయ్య,చకిలం రవీందర్,లింగంపల్లి ప్రసాద రావు,రాయరకుల మొగిలి, సామల మధుసూదన్ రెడ్డి, ఏడునుతుల నిశిధర్ రెడ్డి,ఎరుకల గణపతి, సుంకరి మనోహర్,అన్నం శ్రీనివాస్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివద్ధి సాధ్యం

రేగొండ :డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివద్ధి సాధ్యపడుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి ఎమ్మెల్యేఅభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దంపల్లి, గడిపల్లి, రేగొండ, రావులపల్లి, చెంచుపల్లిలో బిజెపి మం డల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ ఓటు అభ్యర్థించారు. ఆయా గ్రామాల కూడలిలో ఏర్పాటు చేసిన సమా వేశాల్లో ఆమె మాట్లాడారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్ సర్కార్ ను ప్రజలే ఇంటికి పంపిస్తారని అన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని, కేంద్రాన్ని మరింత అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, సర్పంచ్ ఎడునుతుల నిషేధర్ రెడ్డి, నాయకులు సుంకరి మనోహర్ , ముడుపు అశోక్ రెడ్డి, లింగంపెల్లి ప్రసాద్ రావు, గన్ రెడ్డి లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, తూర్పాటి మల్లేష్, పెండ్యాల రాజు, దయ్యాల కిరణ్, తది తరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమ గీతం పాడుదాం

చంద్రుపట్ల సునీల్ రెడ్డి

కాటారం : మంథని నియోజకవర్గంలో బిజెపి గెలుపుతోనే అవినీతి, అసమర్ధ పాలనకు చరమగీతం పాడుదామని బీజేపీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. కాటారం మండల బొప్పారం గ్రామంలో సుమారు 200 మంది గ్రామస్తులు బీజేపీ లో చేరారు. వారికి సునీల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హనుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్ , రేగుల గూడెం సర్పంచ్ దోమ రాహుల్ రెడ్డి, బొడ్డు శివ కుమార్, ఉడుముల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటరీలకు పిల్లల కోసం తొలిమెట్టు కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లి మ్యాపింగ్ చేసి వారానికి ఒకరోజు ఒక గంట ఒకటో తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు చదవడం రాయడం వంటి విషయాల్లో పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు శిక్షణ ఇస్తున్నామన్నారు. సామాజిక విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ చెప్పారు. డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, వి రమేష్ జీ రమేష్, మున్నయ్య, రాజేందర్, డాక్టర్ రజిత తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలకేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వ ర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివద్ధి చెందిందని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నడి గోటి రాము జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు క్యాత రాజు రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీల రాజు, ఎండి రఫీ,బండారి విజయ్ కుమార్, ఏలేటి శివారెడ్డి, మలుసాని రాజేశ్వరరావు, గుండారపు తిరుపతి, శంకర్, బిక్షపతి, కొమురయ్య సంతోష్ ఎస్సీ సెల్ ఓనపాకల ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే పేదలకు న్యాయం

ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తతంగా ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని రుద్రా రం, తాడిచెర్ల,ఎడ్లపల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తతంగా ప్రచారం నిర్వహించారు.నిరుపేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇందుకు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబునే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు .పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జంగిడి శ్రీనివాస్, జంగిడి సమ్మయ్య, చిన లింగయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులుగా ఎస్కే అమీర్

నవతెలంగాణ- కాటారం

కాటారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎస్.కె అమీర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబుకి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు కు, మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రీధర్ బాబు గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో వర్తక సంఘ అధ్యక్షులు చేరిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాలేశ్వరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వర్తక సంఘం అధ్యక్షులు .గందె సిరి మధు కాంగ్రెస్ పార్టీ లో మంగళవారం రాత్రి చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాగాని అశోక్, ఎంపిటిసి మమత- నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, రేనుకుంట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు..

బీఎస్పీలో పలువురు చేరిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల,వళ్లెంకుంట గ్రామాల చెందిన పలువురు యువకులు బుధవారం బిఎస్పీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి సమక్షంలో చేరినట్లుగా మండల బీఎస్పీ నాయకుడు రాగం ఐలయ్య యాదవ్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఎస్పీ గెలిపే లక్ష్యం గా పని చేస్తామని తెలిపారు. బీఎస్పీలో చేరిన వారికి నారాయణరెడ్డి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. మంథని బిఎస్పీ నియోజకవర్గ నాయకులు బొంతల రాజు యాదవ్,ఐలయ్య యాదవ్,సది, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బీఆర్ఎస్ గెలుపుతోనే సాధ్యం

నవతెలంగాణ-వెంకటాపురం

భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్‌తోనే సాధ్యమని తెలంగాణ ఉద్యమ కారుడు తిప్పని సిద్దులు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో సీనియర్ నాయకులు చిడెం రవికుమార్ నివాస గహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు గంప రాంబాబు,మురళి, జిల్లా నాయకులు గోడ వర్తి నరసింహమూర్తి, చిడెం వెంకట్రావు, లక్ష్మీ నారాయణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా రాజకుమార్

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ ధర్మరావుపేట నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆకుల రాజ్ కుమార్ ను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి యువజన నాయకుడు గౌతంరెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి సర్పంచ్ పోతుల ఆగమ్మ, ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, సీనియర్ నాయకులు ఆకుల రవీందర్, గండు శ్రీధర్, కేశెట్టి ప్రకాష్, పోతుల విజేందర్,పూజారి భాస్కర్, ఆకుల దామోదర్, ఆకుల రాజయ్య, ఆకుల రఘుపతి, ఆకుల వీరస్వామి, పాలకుర్తి సుభాష్, రాగల జంపయ్య, జాలిగపు రాజయ్య, దూలం శంకరయ్య, బొల్లంరాజమౌళి, బేతి రవీందర్ రెడ్డి,ఆరిందెల శంకరయ్య, ఆకుల సంపతి,తిప్పని విష్ణు, చిరంజీవి కొంపెల్లి శంకర్, ప్రేమకుమార్ మాట్ల సుమన్,మాస పాపయ్య, కాటకం కిరణ్ రాపాల అనిల్, మొగిలి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని కోనాపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ రమాదేవి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న ఏ-గ్రేడ్ రకానికి 2203, సాధారణ రకానికి 2183 రూపాయల మద్దతు ధరలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఫోన్ నెంబర్‌ను ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఎపిఎమ్ గుళ్ళపల్లి శ్రీనివాస్, సారంగపాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అరిపిరాల ఉపకేంద్రంలో ఏఎన్ఎం పై విచారణ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అరిపిరాల వైద్య ఆరోగ్యశాఖ ఉప కేంద్రంలో ఏఎన్ఎంపై బుధవారం విచారణ జరిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమర సింగ్ తండాలో నాలుగు నెలలుగా వైద్య సేవలు అందలేదు అనే ఫిర్యాదు పై విచారణ జరిపి నివేదిక జిల్లా కలెక్టర్‌కు పంపి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో గ్రామ సర్పంచ్ ఫిర్యాదు మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ గుండాల మురళీధర్ ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్వలిత విచారణ జరిపి రికార్డులు పరిశీలించారు. గత ఆరు నెలల నుండి మాత శిశు సంరక్షణ మలేరియా డెంగ్యూ దరిద్ర వివరాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి దీనికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కమల, సూపర్వైజర్, స్థానిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల

ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి మండల ఇంచార్జ్ పొలపాక ఎల్లయ్య మాదిగ పిలుపు నిచ్చారు. స్థానిక మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 11న హైదరాబాదులో ఎస్సీ రిజర్వేషన్‌కు చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహా సభకు ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ హాజరు అవుతున్నారని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్‌లో మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా, మండల నాయకులు కొత్తపల్లి వెంకన్న, కె.రమేష్, జి సీతారాములు, జి.మురళీ తారకరామారావు, ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

అమరుల ఆశయ బాటలో పయనించాలి

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

నవతెలంగాణ-కురవి

శాస్త్రీయ విద్య లక్ష్యంగా సమ సమాజ స్థాపనకై విద్యారంగంలో మార్పుల పై నిరంతర పోరాటాలు చేస్తూ అసువులు బాసి అమరులైన వారి ఆశయ సాధనలో పైయనించలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని గుండ్రాతిమడుగు (విలేజ్) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి అమరవీరుల సంస్కరణ సభ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య లక్ష్యంగా సమ సమాజ స్థాపనకై తమ వంతు కృషిగా పోరాటాలను నిర్వహిస్తూ జార్జి రెడ్డి, జంపాల ప్రసాద్‌లతో పాటు వారి స్ఫూర్తితో ఎంతోమంది విద్యార్థులు విద్యార్థి ఉద్యమంలో సాగుతూ విద్యా రంగంలో మార్పులకై పోరాటాలు నిర్వహిస్తూ అనేకమంది అమరులయ్యారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో విద్యకు మతం రంగు పులిమి ప్రైవేటు, కార్పొరేట్ పరం చేయాలని చూస్తున్నట్లుగా ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా కాషాయకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణని ప్రతిఘటించాలని, అందుకు అమరుల ఆశయ బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, మహేందర్, రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతిలో అధ్యాపకుల పాత్ర కీలకం

- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు



నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థుల ఉన్నతిలో అధ్యాపకుల పాత్ర కీలకమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన బరిగెల నారాయణను బుధవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. నూతన పదవికి న్యాయం చేయాలని, అధ్యాపకుల అపష్కృత సమస్యలు పరిష్కరించాలని సహచర అధ్యాపకులు కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. అధ్యాపకులు సమాజ నిర్దేశకులని, విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయడంలో వారి పాత్ర కీలకమని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో అధ్యాపకుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. నారాయణ అంకిత భావాలను గల అధ్యాపకుడు అని, ఆయన నూతన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తాడని ఆకాంక్షించారు.నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ, అన్నపూర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, మల్లయ్య, అనిత, చారి, శివ, రామకృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

ఆశ్రమంలో అభాగ్యులకు చేయూత



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిలుపూర్ మండలం క్రిష్టాజీ గూడెం గ్రామంలో సామాజిక సేవా ప్రతినిధి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మారపాక రమేష్ కుమారుడు రోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కరుణాలయం అనాథశ్రమంలో అనాథలకు పండ్లు, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం ప్రశాంత్, ఎర్రబెల్లి జీవన్ కుమార్, వడ్లకొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అంధ కళాకారుడికి చేయూత



నవతెలంగాణ-దేవరుప్పుల

అంధ కళాకారులడుకి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ రాపోల్ ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో శంకరాచారి అనే పాలకుర్తికి చెందిన అంధకళాకారుని యొక్క క్యాషియో ప్రదర్శన, పాటలు ఫ్లూట్ ద్వారా పాటల ప్రదర్శన ఇచ్చి విద్యార్థులను, ఉపాధ్యాయులను మంత్రముగ్ధుల్ని చేశారు. వారి ప్రదర్శనకు మెచ్చి విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపల్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జి.అరుణాకర్, భాస్కర్, రాధిక, చైతన్య హరితకుమారి, రహీమున్నీసా, శ్రీను, రవీందర్, మహేష్ ఉదయకుమార్, భవాని, సుమా, ఆదర్శకుమారి, వాలంటీర్స్ పాల్గొన్నారు.

మృత దేహం లభ్యం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామం నుండి శ్రీనిధి గార్డెన్స్ వైపు వెళ్ళ రోడ్డుకు కుడి పక్కన గల కెనాల్ కాలువలో ఒక మృతదేహం లభ్యమైంది. మృతుడు అలేరుకు చెందిన మైలారం ప్రకాష్‌గా పోలీసులు గురించారు.

గుర్తు తెలియని శవం లభ్యం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎస్సారెస్పీ కాలువలో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ బుధవారం తెలిపారు. ఎస్సారెస్పీ కాలువలో మండలంలో నినాంచారి మడూర్ నుండి గుడిబండ తండా పెద్ద వంగర వైపు వెళ్లే ఎస్సారెస్పీ కాలువలో సుమారు 35 నుండి 45 సంవత్సరాల మధ్య వయసుగల మగ వ్యక్తి శవం కాలువలో కొట్టుకపోతూ గుడిబండ తండా వద్ద గల తుమ్మ చెట్టుకు తగిలి నిలిచిపోయింది. బయటికి తీసి మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌లో మార్చురీ వద్ద భద్రపరిచారు. ఎవరైనా వివరాలు తెలిసినచో క్రింది ఫోన్‌నెంబర్లను 8712656982,8712656984 సంప్రదించాలని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

తాయిలాలకు లొంగితే ప్రశ్నించే హక్కు కోల్పోతారు

- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-నెల్లికుదురు

ఓటు హక్కు వినియోగించుకోవడంలో సామాజిక బాధ్యత గుర్తుంచుకొని తాత్కాలిక తాయిలాలకు, ప్రలోభాలకు లొంగిపోరాదని జిల్లా ఎన్నికల అధికారి ఆయన జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.బుధవారం నెల్లికుదురు మండల కేంద్రంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన స్వీప్ ఓటరు చైతన్యం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమ ర్యాలీని ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగిన ర్యాలీలో యువత అత్యంత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక జెండా ఊపి ప్రారంభించారు. అంగన్వాడి ఉద్యోగులు, వైద్య సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి, సిబ్బంది పాల్గొని ఓటర్ చైతన్యంపై నినాదాలు చేస్తూ ఫ్లకార్డులను బ్యానర్‌లను పట్టుకొని ప్రదర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు సమాజ హితం కోరాలని సామాజిక బాధ్యతగా ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.తాత్కాలిక తాయిలాలకుప్రలోభాలకు లొంగిపోరాదన్నారు తద్వారా ఐదు సంవత్సరాలు సామాజిక అవసరాల కొరకు నేతలను ప్రశ్నించే హక్కును కోల్పోతామన్నారు. నవంబర్ 30నప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నెల్లికుదురు మండలంలో 33 లొకేషన్‌లలో 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని 80 సంవత్సరములు దాటిన వయో వృద్ధులకు అలాగే నడచి రాలేని దివ్యాంగులకు 12 డి ఫారం ద్వారా ఇంటి నుండే ఓటు వేసుకునే విధంగా హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, ఇంటర్ విద్య అధికారి సత్యనారాయణ, తాసిల్దార్ కోడి చింతల రాజు, ఎంపీడీవో శేషాద్రి, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ కేజీబీవీ ఆదర్శ పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, యువతీ, యువకులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు పటిష్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి

ఈనెల 30న నిర్వహించే పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల అధికార యంత్రాంగం సమన్వయం పెంచుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నెల్లికుదురు మండలంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో జిల్లా ఎన్నికల సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో మేచరాజుపల్లి, ఎర్రబెల్లి గూడెం, నైనాల, వావిలాల గ్రామాలలో పోలింగ్ నిర్వహణకు చేపట్టిన వసతుల కల్పనను స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు గదులు అనుకూలంగా మార్చుకోవాలని ర్యాంపుల నిర్మాణాలను సరి చేసుకోవాలని, అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.అధికారుల మధ్య సమన్వయంపెంచుకోవాలని ప్రతిపోలింగ్ కేంద్రంపై పట్టు పెంచుకోవాలన్నారు. నిర్వహణలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు తాసిల్దార్ రాజు, ఎంపీడీవో శేషాద్రి, పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగు నీళ్లు ఇస్తేనే... ఓట్లు వేస్తాం...

- 30 ఏళ్ల నుండి రెడ్యానాయక్ పట్టించుకోలేదు
- నిరుపయోగంగా ఉన్న కాల్వ వద్ద గిరిజన రైతుల ఆవేదన



నవతెలంగాణ-మరిపెడ

నీరు అందిస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేస్తామని మండలంలోని భూక్యతండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోతు తండ రైతులు అన్నారు. ఈ మేరకు బుధవారం నిరుపయోగంగా ఉన్న ఎస్సారెస్పీ కాల్వ వద్ద గిరిజన రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత గిరిజన రైతులు మాటాడుతూ చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి ఆయకట్టు నుంచి విస్సంపల్లి, ఉల్లెపల్లి, బీచురాజుపల్లి, పురుషోత్తమాయగూడెం గ్రామాల చెరువుల కలుపు కుంటు సుమారు 50 ఏళ్ల క్రితం అప్పటి మంత్రి చెన్నారెడ్డి పాలనలో గొలుసు కట్టు కాల్వను తవ్వారని తెలిపారు. కానీ ఈ కాల్వ నుంచి ప్రస్తుత పాలకులు ఇంత వరకు చుక్క సాగు నీరు నేటికీ ఇచ్చిన దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు. దీంతో చెరువులు, బావులో నీరు లేక భూగర్భజలాలు పూర్తిగా అడుకంటుకొని పోయి సాగునీరు కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఖరీఫ్ పంటలు నిలువున ఎండిపోతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్ల కానుండి నియోజకవర్గన్ని పాలిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా పాలుకులు, అధికారులు స్పందించి పూర్తిగా అడుగంటుకొని పోయి సాగునీరు కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖరీఫ్ పంటలు నిలువున ఎండిపోతున్నాయని వారు పేర్కొన్నారు. ఇప్పడికైన పాలుకులు, అధికారులు స్పందించి కాల్వను పునరుద్ధరించి సాగు నీరు అందించి పంటలు కాపాడాలని రైతులు వేడుకున్నారు. లేని క్రమంలో వచ్చే అసెంబ్లీ ఓట్లకు మాలోతు తండా వాసులు దూరంగ ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మాలోతు నెహ్రూ, మాలోతు జుమాని, హన్మ, వెంకన్న, జర్పుల మంగ్య, మాలోతు రామ. మాలోతు శోభన్బాబు, జర్పుల కల్యాణ్, జగన, శాంతి పాల్గొన్నారు.



వినోభనగర్, గౌరారంలో గ్రామస్థుల నిరసన

- సంక్షేమ పథకాలు అందరికీ రాలేదని నిలదీత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వినోబానగర్, గౌరారం గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్‌ను గ్రామస్థులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రచారం నిర్వహిస్తున్న హరిప్రియ నాయక్‌ను గ్రామస్థులు నల్లజెండాలతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గోబ్యాక్ గోబ్యాక్ హరిప్రియ నినాదాలు చేశారు. గ్రామంలో గిరిజనేతరులకు,గిరిజనులకు అందరికి పోడుపట్టాలు,డబుల్‌బెడ్ రూంలు ఇవ్వలేదని, యాదవులకు గొర్ల పంపిణీ జరగలేదని, అసెంబ్లీలో గిరిజనులకు ఉపసర్పంచ్ పదవి ఇవ్వద్దని మాట్లాడటంపైపెద్ద ఎత్తున నినాదాలు తెలుపుతూ ప్రచారాన్ని అడ్డగించారు. తమ గ్రామంలో అధికార పార్టీ నాయకులు ప్రచారానికి అనుమతి లేదంటూ నినాదాలు తెలిపారు.బీఆర్ఎస్‌కార్యకర్తలకు గ్రామస్థుల నుండి తీవ్ర ప్రతి ఘటన తోపులాట చోటు చేసుకుంది. దీని పై అక్కడికి ప్రచారానికి వచ్చిన హరిప్రియ నాయక్ అడ్డగించిన నిరసన కారులను ఉద్దేశించి ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు అందరికి ఉంటుందని, ఇలా ప్రతిఘటించడం పద్ధతి కాదని,మీపార్టీ వాళ్ల ప్రచారికి వస్తే ఇట్లనే చేస్తారా, ఏమైనా మీసమస్యలు ఇబ్బందిగా ఉంటే తాను చూసుకుంటా, ఇలా చేయడం సరికాదని, నిరసనకారులు తెలిపిన సమస్యలను,అసెంబ్లీలోమాట్లాడిన సందర్భాన్ని గురించి నిరసనకారులకు వివరించారు. ప్రచారానికి అడ్డు లేకుండా చేసి తమ ప్రచార రథం ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలని వారి పార్టీ కార్యకర్తలను కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచారాన్ని కొనసాగించారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధిని చూసి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును ఈఎన్నికల్లో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్ ప్రజలను కోరారు. బుధవారం తొర్రూరు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తొర్రూరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేశారని, మున్సిపాలిటీ చేసి వందల కోట్ల అభివృద్ధి పనులు చేసిన దయాకర్ రావును ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రచారానికి ముందు స్థానిక బొడ్రాయి వద్ద, పాటి మీద దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఆరు నెలల్లోపే దేవాదుల ఎత్తిపోతలను పూర్తి చేస్తా

- ప్రాణమున్నంత వరకు లింగంపల్లి రిజర్వాయర్ రాదు
- నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దేవాదుల ఎత్తిపోతల పథకానికి తాను మంత్రిగా ఉన్నప్పుడు రూపకల్పన చేశానని, అదృష్టవశాత్తు తెలంగాణ వచ్చాక, కేసీఆర్ నాయకత్వంలో అధిక నిధుల మంజూరితో దేవాదుల పూర్తి చేసుకున్నామని, నియోజకవర్గానికి అన్ని గ్రామాల్లో రెండు పంటలు పండుతున్నాయని, చిలుపూరు మండలం శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్, అలాగే వేలేరు మద్దెల గూడెం, మరికొన్ని గ్రామాల్లో గోదావరి జలాలు అందడం లేదని తనతో పాటుగా ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి ముఖ్యమంత్రిని సాగునీటికై మల్లన్న గండి నుంచి ఎత్తిపోతల పథకాన్ని ఇస్తే సాగునీరు అందుతుందని రూ.104 కోట్ల మంజూరితో పనులు జరుగుతున్నవని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదిస్తే ఆరు నెలల్లోగా ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ఆయన శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్, మల్కాపూర్, వెంకటాద్రి పేట, తీగల తండా, రాజవరం గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర వలేందర్ రెడ్డి, పల్లపు శ్రీను, గాలి ప్రవీణ్, మాధవ రెడ్డి, యాకుబ్ అధ్యక్షతన నిర్వహించగా కడియం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆదరణ ఆశీర్వాదంతో ఇంతటి స్థాయి నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అన్నారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఏనాడు ఎవరిని మోసం చేయలేదని, ఒక్క పైసా అవినీతికి పాల్పడలేదని, తాను పనులు ఇస్తానని ఎవరి వద్ద ఒకరూపాయి తీసుకోలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన ఎజెండా అన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ పోటీ చేయాలని ఆదేశించి పంపారని ప్రజలందరూ నిండు మనసుతో ఆశీర్వదించి, మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. గతంలో శ్రీపతిపల్లికి వచ్చినపుడు ఇళ్లకు తాళాలేసి ఉండడంతో ప్రజల్ని అడగ్గా,ఊర్లో ఏపని లేక బతుకుతెరువు కోసం పట్నం వలస వెళ్లారని చెప్పినట్లు తెలిపారు. ఇవాళ ఆపరిస్థితి లేదని, పని చేసుకుంటే చేతి నిండా పని ఉందన్నారు. లింగంపల్లి రిజర్వాయర్ రద్దయిందని కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజల శ్రేయస్సుకై ప్రజలకు నష్టం వాటిల్లే, లింగంపల్లి రిజర్వాయర్ రాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే ఆగమైతామని, కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంటు, కాలే మోటార్లు, మీటర్లు కావాలా ..? 24గంటల కరెంటు కావాల్నా ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే గెలిచిన ఆరునెలల కాలంలో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, వైస్ ఎంపిపి భూక్య సరితానర్సింహా, నరేందర్ రెడ్డి, ఆకుల కుమార్, ఎడవెళ్ళి మాధవరెడ్డి, శ్యాం రెడ్డి, పోలేపల్లి రంజిత్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, రాందాసు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, సర్పంచులు కేశిరెడ్డి ప్రత్యూషమనోజ్ రెడ్డి, లోడెం రజిత, రవీందర్, కొంగరి రవి, మారేపల్లి లలితా శ్యాం రెడ్డి, దివాకర్ రెడ్డి, కందుల రఘుపతి, రమేష్ రెడ్డి, మండలాధ్యక్షుడు రమేష్ నాయక్, ఎంపిటిసి తిరుమల క్రిష్ణామోహన్ రెడ్డి, మునిపల్లి సుధాకర్, రంగు రమేష్, రమేష్ నాయక్, హరీష్, శ్రీను పాల్గొన్నారు.

సోషల్... హవా..!

- సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకుంటున్న పార్టీలు
- ఎన్నికలవేళ విరివిగా సోషల్ మీడియా వినియోగం
- మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లేలా పోస్టులు
- విమర్శలు, ప్రతి విమర్శలకు ప్రత్యేక కంటెంట్



నవతెలంగాణ-తొర్రూరు

ఒకప్పుడు ఎన్నికలు వస్తే గోడలపై రాతలు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, సభలు, సమావేశాలతో ప్రచారం నిర్వహించేవారు. ప్రస్తుతం ట్రెండ్ మారింది. సమాచార సాంకేతిక విప్లవం అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లోనూ మార్పు తెచ్చింది. ఎన్నికల ప్రచారానికి సోషల్ మీడియాను నేతలు తెగ వాడేస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ యూట్యూబ్‌లతో పాటు పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను వినియోగిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆయా పార్టీల మేనిఫెస్టోలతో పాటు పలు రకాల వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తున్నారు.యువతఓట్లు ఎక్కువగా ఉండడంతో మ్యానిఫెస్టోతో పాటు రోజువారీ కార్యక్రమాలు పోస్టింగ్ చేసి వారికి చేరువయ్యేలా చూస్తున్నారు. ఇందుకు పార్టీలు సోషల్ మీడియా కన్వీనర్లను సైతం నియమించుకోవడం విశేషం.

డిజిటల్ సంస్థలతో ఒప్పందం...

సోషల్ మీడియాలో ఆయా పార్టీలు ప్రచారం నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా డిజిటల్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇందుకు పార్టీలు లక్షల రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక డిజిటల్ సంస్థలు సోషల్ మీడియా, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లలో పార్టీల పేరిట అకౌంట్లు క్రియేట్ చేస్తున్నాయి. వీటి ద్వారా యాడ్స్‌తో పాటు ఆయా సోషల్ మీడియా ప్లాట్‌ఫాములలో లైకులు కామెంట్లు పెట్టేందుకు వందల సంఖ్యలో ఫేక్ ఎకౌంట్లు తయారు చేస్తున్నారు. వీటి ద్వారా పార్టీల మేనిఫెస్టోలో వీడియోలు, ఫోటోలు ఎక్కువ మొత్తంలో ప్రజలకు చేరువ అయ్యేందుకు డిజిటల్ మీడియా సంస్థలు పనిచేస్తున్నాయి. అభ్యర్థులు డిజిటల్ మీడియా సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. పార్టీల పథకాలతో పాటు రోజువారి ప్రచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి జనాలకు చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారు. వాట్సప్ ఛానల్లో గ్రూపులను క్రియేట్ చేసి అందులో పోస్టులు పెడుతున్నారు. ఒక్క పోస్టు పెడితే లక్ష మంది చూస్తుండడంతో సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇందుకోసం అభ్యర్థులు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు.

ప్రత్యేక కంటెంట్‌తో...

ఇక డిజిటల్ మీడియా సంస్థలు తాము ఒప్పందం కుదుర్చుకున్న పార్టీల కోసం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల కోసం పార్టీలకు అనుకూలమైన ప్రజలకు చేరువయ్యే అంశాలతో కూడిన ప్రత్యేక కంటెంట్ తయారు చేస్తున్నాయి. ఈ కంటెంట్‌ను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ చేస్తున్నాయి. పోస్టులను ఎక్కువ మందికి చేరువ చేయడానికి సోషల్ మీడియా సంస్థలకు డబ్బులు చెల్లించి లొకేషన్‌తో పాటు ఓటర్లకు చేరువ అయ్యేలా చేస్తున్నారు. ప్రత్యేక కంటెంట్ కోసం డిజిటల్ సంస్థలకు పార్టీలు భారీగా డబ్బులు ఇస్తున్నాయి. కంటెంట్ రాసిచ్చే వారిని డిజిటల్ మీడియా సంస్థలే భారీగా రిక్రూట్ చేసుకుంటున్నాయి.

నిర్ధారించుకోవాలి...

ఆయా పార్టీలు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న కంటెంట్‌ను చూసి ఏది నిజమో..? ఏది అబద్ధమో..? తెలియని పరిస్థితిలో ఓటర్లు ఉన్నారు. ఓటర్లు కూడా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పోస్టులను నిర్ధారించుకోవడం అతి ముఖ్యం అలా నిర్ధారించుకున్న తర్వాతే నమ్మాలని అధికారులు సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపై ఇబ్బంది కలిగితే ఫిర్యాదు చేయవచ్చని సూచిస్తున్నారు.

అడ్మిన్లు... జర జాగ్రత్త...

పార్టీల నేతలు ఏర్పాటు చేసిన సోషల్ మీడియా గ్రూపుల్లో అభ్యంతరకరమైన పోస్టులు పెడితే ఆ పార్టీల నాయకులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రత్యేకమైన గ్రూపులో ఇతర పార్టీలను విమర్శిస్తూ మనోభావాలను దెబ్బతీసేలా పోస్టులు పెడితే అడ్మిన్లకు ఇబ్బంది కలగకూడదు. ప్రస్తుతం కొన్ని గ్రూపుల్లో అన్ని పార్టీల నాయకులు ఉంటారు. ఆ గ్రూపు ఒక పార్టీ పెట్టిన పోస్ట్‌కు ఆయా పార్టీల నాయకులు విమర్శలు చేస్తుంటాయి. దీంతో గ్రూపులో విపరీతమైన చర్చలు జరిగి గొడవలకు దారి తీసే అవకాశం ఉంటుంది. ఏదైనా జరిగితే ఆ గ్రూపు అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది.

నిబంధనల మేరకు షాపులు నిర్వహించాలి : డీసీపీ సీతారాం

నవతెలంగాణ-జనగామ

టపాకాయల విక్రయదారులు నిబంధనల మేరకు దుకాణాలను నిర్వహించాలని జనగామ డిసిపి సీతారాం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో రాబోయే దీపావళికి సంబంధించి టపాకాయల దుకాణాలు నిర్వహించే అప్లైచేసుకున్న వారితో సమావేశం ఏర్పాటు చేశారు. టపాసులు అమ్మే సమయములో, షాపుల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు అనుమతులు నిబంధనలను గురించి డిసిపి వారికి వివరించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలను పాటించాలని లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు సంచారం లేని దూర ప్రాంతాలలో, భద్రతగా ఉండే ప్రదేశాల్లో టపాసులు అమ్మాలని సూచించారు. అందుకు అనుమతులు తప్పనిసరి అన్నారు.

ఎలాంటి అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చట్టరీత్యా తప్పవన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి హాని కలవకుండా షాపుల నిర్వహణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ శ్రీనివాస్ యాదవ్, టపాసుల షాపుల నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-గూడూరు

బుధవారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు ఎవరు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. కోరం లేనందున వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో రోజా రాణి తెలిపారు. ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ కూడా ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన తిర్మలాయపల్లి గ్రామస్తులు



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న వారిని కంటికి రెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ జెండా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్రబోయిన వెంకన్న, గజ్జవెల్లి రామశేఖర్, వశపాక మారయ్య, వంగల యాకయ్య, పరుశురాములు, చోపరి రవి, గుడి రమ, బొమ్మెర రంగమ్మ, రాజమ్మ పుష్పమ్మ, ఉపేంద్ర, తారమ్మ, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఎం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ రైతులు అహర్నిశలు క ష్టపడి పండించిన ప్రతిగింజను ప్రభు త్వం కొనుగోలు చేస్తుందన్నారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2203, రెండవ రకానికి రూ. 2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జ్యోతి, సి సి రాజు, వివో మహేశ్వరి సంఘం పెండ్లి భారతి, శోభారాణి, హరిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన ధర్మారెడ్డిని ఓడించాలి : రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూర్

యువకులకు ఉద్యోగం వచ్చే వరకు 3016 నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ఓడించాలని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన రేగుల అనిల్ ఆధ్వర్యంలో యువకులు హనుమకొండ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువగప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువతకు నిరుద్యోగ భృతి నెలకు 4000 ఇస్తామన్నారు. అలాగే ఉద్యోగాలను వెంటనే నోటిఫికేషన్ వేయించి ప్రతి సంవత్సరం భర్తీ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. చదువుకున్న విద్యార్థి నిరుద్యోగులను 2018 ఎలక్షన్ల ముందు దొంగలుగా మాట్లాడి హేళన చేసిన చల్లా ధర్మారెడ్డికి యువతి యువకులు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నెల రోజుల లోపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని యువత ముందుండి కాంగ్రెస్ పార్టీ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

మార్పు రావాలంటే కాంగ్రెస్ గెలవాలి

గీసుగొండ : గతంలో ఒక సభలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్లతో ఉన్నత ఉద్యోగాలు పొందిన వారు స్టాంపులు సంతకాలు పెట్టడానికి పనికి వస్తారని ఎస్సీ ఎస్టీ అనగారిన వర్గాల ఉద్యోగస్తులను ఉద్దేశించి కించపరుస్తూ మాట్లాడారని ప్రజలకు గుర్తు చేస్తూ చల్లాపై రేవూరి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు, మండలంలోని హర్యాతండా దశ్రుతండా నందనాయక్ తండా సూర్య తండ,కొమ్మాల విశ్వనాధపురం,అనంతారం ఏలుకుర్తి,అరెపల్లి గ్రామాలలో పరకాల కాంగ్రెస్ అభ్యర్థి ఎవరి ప్రకాష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు, సందర్భంగా రేవూరి మాట్లాడుతూ ఇంటింటికి ఉద్యోగం ఇస్తానని యువతకు మభ్య మాటలు చెప్పి యువతను మోసం చేసిందని యువత గమనించాలని కోరారు, ఉద్యోగాల పేరుతో నోటిఫికేషన్లు రిలీజ్ చేసి మళ్ళీ వారే లీకేజీలు చేసి యువత బ్రతుకులతో ఆడుకుంటున్నారని కెసిఆర్ ప్రభుత్వం పై తనదైన శైలిలో విరుసుకు పడ్డారు, బీఆర్ఎస్ ప్రభుత్వంకాళేశ్వరం ప్రాజెక్టు ధరణి పోర్టల్ లాంటి స్కీములు పెట్టి అంతా దోచుకు తిన్నారా అని అన్నారు, ఎమ్మెల్యే చల్లా అధర్మాలతో మళ్ళీ ప్రగతి సింగారం కాస్త దొంగల సింగారంగా పేరు మారే పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవచేశారు, బారాస పార్టీకి వచ్చిన అహంకారం పోవాలంటే, వారు పదేళ్ల చేసిన అవినీతిని తరిమికొట్టాలంటే చేయి గుర్తుపై ఓటు వేసి సోనియాగాంధీ నాయకత్వాన్ని గెలిపించాలని కోరారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అమ్మలాంటి పార్టీ అందరూ ఆదరించాలని ప్రజలను కోరారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములు అమలు చేస్తామని ముక్తకంఠంతో అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇనగాల వెంకటరామిరెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, దొమ్మాటి సాంబయ్య, జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, కొండేటి కొమరారెడ్డి, గన్నోజు శ్రీనివాస చారి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఎంపీపీ భీమగాని సౌజన్య, సారంగం, ఆకుల రుద్ర ప్రసాద్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులం బరిలో ఉంటాం

- **వీటీఆర్‌పీ అభ్యర్థి ఉజ్జగిరి కమలాకర్**



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో నిరుద్యోగులం సుమారు 40 నియోజకవర్గాల్లో బరిలో నిలుస్తున్నామని వీటిఆర్‌పీ అభ్యర్థి ఉజ్జగిరి కమలాకర్ అన్నారు.బుధవారం వరంగల్ మహానగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు వీటీఆర్‌పీ తరపున వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు నామినేషన్ దాఖలు అందచేశానని అన్నారు. ప్రస్తుత సమస్యల్లో నిరుద్యోగ సమస్య ప్రధాన సమస్య కావున నిరుద్యోగుల మందరం నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తం గా 40 మంది నిరుద్యోగుల తోటి నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు ఎమ్మెల్యే అభ్యర్థి గా వివిధ నియోజక వర్గాల్లో పోటీలో నిలిచేందుకు ఖరారు చేశారని అన్నారు. గద్దర్ అన్న చెప్పిన ప్రకారం ఎక్కే సింహాసనం మొక్కుతే రాదని ఉద్యోగాలను ఏదైనా గుద్ది గుంజుకోవాలని అన్నారు. ఉద్యోగాలను ఆ పార్టీని ఈ పార్టీని బతిలాడకుండా తమంతట తామే ఒక పార్టీని పెట్టుకుని మా ఉద్యోగాలు మేమే కల్పించుకోవడానికి రాజకీయ పార్టీని ఏర్పాటు చేసామన్నారు. 2.60 లక్షలఉద్యోగాలు ఖాళీలు ఉన్న ఇప్పటికి ఏ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని పార్టీలను బతిలాడడం ఎందుకని తమకు తామే పార్టీని పెట్టుకొని పోరాడుతున్నామన్నారు. కాబట్టి వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలారా యువత రాజకీయాల్లోకి రావాలని మేధావులు, విద్యావంతులు చెబుతున్నారు కాబట్టి మేము ముందుకు వస్తున్నాం క్రికెట్ బ్యాట్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.

వలసల జోరుతో కాంగ్రెస్‌లో జోష్



నవతెలంగాణ-సంగెం

పరకాల నియోజక వర్గ కాంగ్రెస్ అభ్య ర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మండ లంలోని గుంటూరుపల్లి, నల్ల బెల్లి తండా, పల్లారు గూడ తండా, పోచమ్మ తండాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాదాపు 200 మంది బుధవారం కాంగ్రెస్ గూటికి చేరారు. టీఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ ఇస్తూ పోచమ్మ తండాకు చెందిన సీనియర్ నాయకుడు వాంకుడోతు కిషన్‌నాయక్, గుగులోతు రమేష్, అజ్మీర సమ్మయ్య, గుగులోతు రవి, గుగులోతు రాజు, ధరంసోత్ నరసింహ, రమేష్, సమ్మయ్య, స్వామి, కేశ్య,అనిల్, బాలరాజు, ఆజ్మీర వీరన్న రమేష్, గుగులోతు ఈరన్న, సారయ్య, సంతోష్, రాజేందర్, అజ్మీర మురళి నాయక్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గన్నోజు శ్రీనివాసచారి, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, కడిదల కట్టస్వామి, నరసింహనాయక్, గోపాలపు రాధకృష్ణ, దండ నరేష్, వీరస్వామి, నునావత్ శ్రీను, తిరుపతి, వార్డు మెంబర్ గుగులోతు బుజ్జి, విద్యా కమిటీ చైర్మన్ గుగులోతు రాజు, గుగులోతు యాకన్న, అలియా, సీమ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రధాన రహదారి



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పలు గ్రామాలలో రోడ్లు గుంతలు మాయగా మారాయి. దీంతో ప్రజలు వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కుబిక్కు మంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. నర్సంపేట-నెక్కొండ ప్రధాన రోడ్డు పాత ముగ్దంపురం గ్రామ శివారులో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి పై గుంతలు ఏర్పడి ప్రమాదకర స్థితిలో ఉంది, భారీ వాహనాలు ఢీకొట్టడంతో బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న రాళ్లు విరిగిపోయి ప్రమాదకర స్థితిలో ఉంది, ఇరువైపులా పెద్దపెద్ద గుంతలుపడి రోడ్డు కుంగిపోయి శిథిలావస్థకు గురైంది, గుంతల వద్ద స్థానికులు ప్రమాద సూచిక కర్రలను ఏర్పాటు చేసిన రాత్రి వేళల్లో గుంతలు ఏర్పడకపోవడం వల్ల అదుపు తప్పి ద్విచక్ర వాహనదారులు బ్రిడ్జి కింద వాగులో పడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్లాడుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు పనులను చేపట్టాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.

అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఆదర్శ గ్రామం మరియాపురంలో ఆనవాయితీగా దీపావళికి ముందు జరిపే పోచమ్మబోనాల పండుగను గ్రామ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనమెత్తి అంగరంగ వైభవంగా మొక్కులు చెల్లించి బోనాలు సమర్పించారు.

లక్షా మెజారిటీ దాటాలని కోరుతూ భారీ ర్యాలీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రాబోయే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరుతూ దమ్మనపేట గ్రామంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మెన్‌లు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మార్కెట్ చైర్మన్ కమ్మగాని స్వామిరాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌కన్నా, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒట్టు మచ్చల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి పసునూరి రాజశేఖర్, మార్కెట్ డైరెక్టర్ గుడ్ల సుభాష్, పీఏసీఎస్ డైరెక్టర్ చొప్పరి నరసయ్య, ఆత్మ డైరెక్టర్ నూనె అశోక్, ఎర్ర రాజు, మజోజు రాజు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : దొంతి

నవతెలంగాణ-ఖానాపురం

గిరిజనుల తండాల అభివద్ధికై పాటు పడుతూ.. గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వేపచెట్టు తండ, మంగళ వారి పేట గ్రామాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అణగారిన వర్గాలకు అండగా ఉండి, వారి అభివద్ధికి కృషి చేస్తుందని అన్నారు. పాకాల సరస్సు కింద ఉన్న పంట కాలువలను బాగు చేసి రైతుల అభివద్ధికై కషి చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి గిరిజనులను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో మండల ప్రజలు ఆశీర్వదించండి అభివద్ధి చేసి చూపుతానన్నారు. వేపచెట్టు తండా, మంగళ వారి పేటకు చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం మంగళ వారి పేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ఎంపిటిసి బోడపూల్ సింగ్, పూల్యా, తదితర నాయకులు పాల్గొన్నారు.



రెడ్లవాడలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నెక్కొండ : మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్, బిజెపి నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకరబోయిన ఐలయ్య, బాదావత్ మాన్సింగ్, అజ్మీ రా వెంకన్న, మాలోతు శ్రీనివాస్, నరసింహ, అజ్మీర వెంకన్న తదితరులు కాంగ్రెస్ చేరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల్, సాయి కష్ణ, అధ్యక్షులు బండి శివకుమార్, ఆవుల చంద్రయ్య, దూదిమెట్ల కొమరయ్య, బియ్యాల భీమ్రావు, ఆవుల శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ బర్ల వీరభద్రయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బొల్లికొండ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామసర్పంచ్ బానోత్ శ్రీధర్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషిచేయాలి



నవతెలంగాణ-సంగెం

రానున్న 20 రోజులు ప్రతీ కార్యకర్త బీఆర్ఎస్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసి చల్లా ధర్మారెడ్డిని లక్ష మెజారిటీతో ముచ్చటగా మూడోసారి గెలిపించి అసెంబ్లీకి పంపాలని భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు యార బాలకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని మొండ్రాయి, ముమ్మడివరం, గొల్లపల్లి గ్రామాల్లో బుధవారం మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ లక్ష మెజార్టీయే లక్ష్యంగా యువత కృషి చేయాలని, గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, మేనిఫెస్టోలోని ప్రతీ అంశాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. మూడోసారి కేసీఆర్‌ని సీఎంను చేసుకోవడానికి పార్టీ శ్రేణులు కంకణబద్దులు కావాలన్నారు. ఈ సమావేశాల్లో ముమ్మడివరం సర్పంచ్ ఇజ్జగిరి స్వప్న అశోక్,జిల్లా జాగతి నాయకులు జున్న రాజు, పరకాల నియోజకవర్గ జాగృతి కన్వీనర్ మునుకుంట్ల చంద్రశేఖర్, బొమ్మాల శంకర్, బండారి ప్రశాంత్, బాబు రమేష్, జూలూరి లెనిన్, చిర్రరాజు, పోశాల ప్రవీణ్, భరత్ రెడ్డి, రాజుకుమర్, గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులసంఘం బీజేపీలో చేరిక

నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ కులసంఘ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సంగెం మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సమక్షంలో పార్టీలో చేరారు. ముదిరాజ్ కులసంఘ అధ్యక్షుడు రావుల రఘుపతి,సభ్యులు రావుల కుమారస్వామి, బల్సుకూరి నర్సయ్య, రావుల రాజేష్, చిరుత పవన్,రావుల భాస్కర్, అనిల్, దినేష్, బిక్షపతి, దబ్బెటి రమేష్,రాజు,రావుల నర్సయ్య, నూనె సదయ్య, రవి, సురేష్, వివిధపార్టీల కార్యకర్తలు 30మందిపైగా, భారతీయ జనతా పార్టీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి కార్యదర్శి రావుల వీరస్వామి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై భారం పడుతున్న ఏదో ఒక రూపంలో ప్రతిఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్ దేనని, దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు, బీసీబంధు, ఆసరా పింఛన్లు, రైతు బంధు, 24 గంటల విద్యుత్తు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చే ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పెద్ది గెలుపు కొరకు అందరం కలిసి శ్రమిస్తామని తెలిపారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : ఏసీపీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆధ్వర్యంలో కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు రౌడీషీటర్లకు, బెల్ట్‌షాపు నిర్వాహకులకు, ట్రబుల్ మాంగర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధి గ్రామాలకు చెందిన పలువురు రౌడీ షీటర్లు, బెల్ట్‌షాపు నిర్వాహకులు, ట్రబుల్ మాంగర్స్‌తో పాటు పలు క్రిమినల్ కేసుల నిందితులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు జరిగే ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో జరిగే పోలీంగ్ స్టేషన్‌లకు అదనపు బలగాలను మోహరింపజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆయా గ్రామాల్లో సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచారాలు, డిజె సౌండ్ సిస్టంతో వాహనాల ప్రదర్శనల నిర్వాహణకు ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతిలేని వాహనాల యాజమాన్యంతో పాటు డ్రైవర్‌లకు, ఎమ్మెల్యే అభ్యర్థులపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం డబ్బు, మద్యం పంపకాలు చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే ఎన్నికల అధికారుల సమక్షంలో కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించేందుకు పూర్తి రక్షణ కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు అశోక్, రాజు, సురేష్, వలీ, ఏఎస్సైలు జనార్ధన్, నందమాచారి, ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది, కేంద్రబలగాలు పాల్గొన్నారు.

యువత ప్రణాళికాబద్ధంగా లక్ష్యసాధనకు కృషి చేయాలి

- **ఎస్‌బీఐ భీమారం శాఖ మేనేజర్ బీ.సంతోష్**

నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత తాను ఎంచుకున్న రంగంలో ప్రణాళికాబద్ధంగా లక్ష్య సాధన కోసం పనిచేసి ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఎస్‌బీఐ భీమారం శాఖ మేనేజర్ బి.సంతోష్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్ జంక్షన్‌లో లావణ్య కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయిలో రాణించాలన్నారు. ప్రస్తుతం నిర్వాహకుడు శీలం రణం, గడ్డం విశాంత్‌లు కన్‌స్ట్రక్షన్ రంగంలో ఎంచుకున్న బిల్డింగ్ ప్లాన్, బిల్డింగ్ ఎస్టిమేషన్, స్ట్రక్షరల్ డిజైన్స్, 3డి ఎలివేషన్స్ తదితర సేవారంగం ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవ పేరుతో వినియోగదారులపై అదనపు భారాన్ని మోపకుండా సేవా దృక్పథంతో పనిచేయడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్; గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కందుకూరి సంజీవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, నాయకులు శీలం యాదగిరి, పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ శ్రీనివాస్, వీసం సురెందర్‌రెడ్డి, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, ఆరెల్లి వెంకటస్వామి, మేకల హరిశంకర్, బండ క్రాంతి, తాళ్ల రమేష్, భరత్, పిట్టల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన గత ప్రభుత్వాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని మళ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగితే నిలదీయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంజర్ల మహేష్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనే మళ్లీ అధికారంలోకి తీసుకువస్తేనే ప్రజాసంక్షేమ అభివృద్ధి సాధ్యమన్నారు. కేవలం పదవులు, అధికారంకోసం ఎలక్షన్స్‌లోమన ముందుకు వస్తున్నా ఎలక్షన్స్ సీజన్ నాయకులను నమ్మవద్దన్నారు. అలాగే గత ప్రభుత్వాల పనితీరును దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరిమిళ్ల వెంకటేశ్వర్ రావు, బొంత కాంతం, ఎలికట్టే యాకయ్య, ఇల్లబెల్లి ఆనందం, మల్లెపాక అశోక్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని దమ్మన్నపేట బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నూనె ఎల్లయ్య (50) అనారో గ్యంతో మృతి చెందాడు. మృతి విషయం తెలిసిన ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి , బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారికి పార్టీ నుంచి రావాల్సిన భీమా పథకాన్ని అందజేసేందుకు కృ షి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార స్వామి, మార్కెట్ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి, మాజీ దేవస్థాన చైర్మెన్ సిలువేరు కుమారస్వామి, వొట్టిముచుల సమ్మయ్య, రిటైర్డ్ డీఎస్పీ రహీమ్, రాజశేఖర్, మార్కెట్ డైరెక్టర్ సుభాష్, ఆత్మ డైరెక్టర్ అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ నరసయ్య, రైతు కన్వీనర్లు, మాజీ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డీఎస్‌పీ అభ్యర్థి రొడ్డ మురళీకృష్ణ నామినేషన్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రొడ్డ మురళీకృష్ణ వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బర్ల నగేష్, దామెర అరుణ్, బరిగల బాబు, కొయ్యడ రాహుల్, తుళ్ల హరీష్, కొత్తూరి జయపాల్, జన్ను సాంప్రస్, నస్కూరి రాజేందర్, తోట అఖిల్, యాకార అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కాకిని చంపిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-శాయంపేట

పకతిలో ఆహ్లాదంగా తిరిగే నీటి కాకిని క్రూరంగా చంపి తిన్న ఘటనలో వ్యక్తిని రిమాండ్ పంపించినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం... శాయంపేట గ్రామానికి చెందిన బంక కిరణ్ అక్టోబర్ 24న నీటి కాకిని వేటాడి తన ఇంట్లో క్రూరంగా చంపి కూర వండుకొని తిన్నాడు. ఈ విషయాలను సోషల్ మీడియాలో ద్వారా వెలుగులోకి రావడంతో డిఎఫ్ ఓ ఆదేశాల మేరకు అతని ఇంట్లో సోదాలు జరపగా అతని సెల్లులో ఫోటోలు, నీటి కాకిని చంపిన కత్తి, పరికరాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ పంపినట్లు తెలిపారు. షెడ్యూలు 2 విభాగంలో వన్య ప్రాణులను చంపిన మూడేళ్ల పాటు కఠిన కారాగార శిక్ష విధించబడుతుందని, వన్యప్రాణులను స్వేచ్ఛగా జీవించేలా చూడాలని, వన్య ప్రాణులను వధిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య హెచ్చరించారు.

బీఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ ఉద్యమం నుంచి మొదలుకొని ఇప్పటివరకు పార్టీకి ఎంతగానో కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ సభ్యులు తమ సభ్యత్వానికి పదవులకు రాజీనామా చేసి నేడు కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర నేడు నామినేషన్ వేయడంతో ఇందిర అధ్యక్షతన, వేలేరు మండలంలోనీ మల్లికుదుర్ల, గ్రామం నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు పలువురు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో స్థానం లేకపోవడమే కారణమని గుసగుసలు వినిపిస్తున్నాయి. మల్లికుదుర్ల గ్రామానికి చెందిన తెల శ్రీకాంత్, ఎండీ సుకుర్ ,బొజ్జ ప్రవీణ్,అశోక్ , భీమయ్య , సతీష్, రజినీకాంత్, మహేందర్, శ్రీను తదితరులు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ గూటికి చేరారు.

దామెర : బుధవారము దామెర మండలంలోని కొగిల్వాయి' సీతారాంపురం గ్రామాలకు చెందిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి గీసుకొండ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి రాగా పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పోలేపాక శ్రీనివాస్' దామెర శంకర్ 'కిన్నర కోటి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల మాయ మాటలు నమ్మవద్దు

నవతెలంగాణ-నడికూడ

దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి మీ కుటుంబ సభ్యులకు వచ్చాయా అని డాక్టర్ కాళి ప్రసాద్ రావు ప్రజలను ప్రశ్నించారు. బుధవారం డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు వెంకటేశ్వర్లపల్లిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి కాషాయ రంగుతో ఉత్సాహంగా మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ కు మంగళహారతులతో స్వాగతం పలికి కోలాటాలు, డప్పు చప్పులతో ఉత్సాహంగా ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి మీదుగా నార్లపూర్, చర్లపల్లి ,ముస్తాలపల్లి గ్రామాల మీదుగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో ధర్మారెడ్డి పతనం మొదలైంది

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలోని చెరువులు,కుంటలు, భూకబ్జాలు చేసి పరకాల నియోజకవర్గాన్ని దోచుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పతనం మొదలైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ప్రజలు ఎంతో నమ్మకం తోటి ఓట్లేసి గెలిపిస్తే చల్లా ధర్మారెడ్డి గుట్టలను, చెరువులను దోచుకున్నాడు తప్ప నిరుపేదలకు చేసిందేమి లేదన్నారు. ఈ సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే వంటేరు జైపాల్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురజాల శ్రీరామ్‌రెడ్డి, కొండేటి జితేందర్ రెడ్డి, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ భయ్య రామరాజు, బలవంతుల రాజు, భయ్యా పైడి కళ్యాణ్, రేపూరి రాజేందర్‌రెడ్డి, పూజారి రవి, జిట్ట మధు, పిస్తాల సాంబయ్యలు పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహన అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పరకాల




నేటి విద్యార్థులు సమాజం పట్ల అవగాహనను అలవర్చుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు బుధవారం పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఓదేలు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ శిబిర కార్యక్రమం జరగగా ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమాన్ని తెలియదు పరిచేందుకు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు విద్యార్థులకు తొలిమెట్టుతో అవగాహనను సమాజంపై పెంపొందించుకోవాలని దాంతో సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజ నిర్దేశకత్వంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులను పరిసర ప్రాంతాల పట్ల అవగాహన కల్పించాలని దాంతోపాటు నిరుద్యోగులకు నిరక్షరాశులకు ఉపాధి కార్మికులకు సైతం సమాజంపై అవగాహనను తెలియజేసే విధంగా ఉపయోగపడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఇందిరా దేవి డాక్టర్ కుమారస్వామి డాక్టర్ రాజయ్య డాక్టర్ అశోక్ డాక్టర్ రవికుమార్ సంజయ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోళ్లు రైతులకు దోహదం

- నెక్కొండలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ



రైతులు పండించిన పత్తిని విక్రయించుకొని మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి పాలకుర్తి ప్రసాదరావు కోరారు.నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని భవాని కాటన్ ఇండస్ట్రీ నందు సీసీఐ పత్తి కొనుగోళ్లను జిల్లా మార్కెటింగ్ అధికారి పాలకుర్తి ప్రసాదరావు బుధవారం ప్రారంభించారు. తేమ శాతం ఎక్కువ లేకుండా నాణ్యమైన పత్తికి గరిష్ట మద్దతు ధర రూ.7020 ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు అధికారిచెప్పారు.

రైతుల సీసీఐకి విక్ర యించిన పత్తికి ఆధార్ అనుసంధానంగా ఉన్న ఖాతాలకు బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మొదటి రైతుకు మార్కెటింగ్ అధికారి తక్కపట్టిని అంద జేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చీనేలి క్రిష్ణ మీనన్ రావు, వ్యాపారులు దొడ్డ విజయ్, నంగునూరి శివయ్య, తాల్లూరి నర్సింహస్వామి, సీసీఐ అధికారి పట్టాభి రామయ్యా, మార్కెట్ సిబ్బంది భా స్కర్, శ్రీనివాస్, రహీం, రైతులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో సమన్వయలోపం ... ప్రచారానికి సర్పంచ్, ఎంపిటీసీ దూరం



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఎన్నికల ప్రచారంలో శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా దూరంగా ఉంటున్నారు. శాయంపేట గ్రామంలో క్రియాశీలక పాత్ర పోషించే ఎంపీటీసీ, సర్పంచ్‌లను ఇప్పటివరకు ఎమ్మెల్యే సమన్వయం చేసుకోలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. పార్టీకి వీరికి మధ్య ఉన్న అంతర్గత విభేదాలను ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడి ల దష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ ఎమ్మెల్యే వైపు నుండి ఎలాంటి సమన్వయం కనిపించలేదని వారు తెలిపారు. దీంతో గత నెల రోజుల నుండి సర్పంచ్, ఎంపీటీసీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి శాయంపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఎంపిటిసి, సర్పంచులు ఉన్న చోటికి జడ్పీ చైర్పర్సన్ జ్యోతి చేరుకొని వారిని పలకరించి ప్రచారంలో పాల్గొనాలని కోరారు. మా సమస్యను ఎమ్మెల్సీ సారయ్యకు, సర్పంచ్ రాజిరెడ్డికి తెలియజేశామని చెప్పారు. దీంతో జడ్పీ చైర్పర్సన్ జ్యోతి పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్ ను రాజిరెడ్డి కి ఫోన్ చేయమని ఆదేశించింది. ఫోన్లో కాకుండా నేరుగా మాట్లాడదామని అశోక్ తెలపడంతో, అందరం ప్రచారంలో ఉన్నామని ఏమైనా సమస్య ఉంటే తర్వాత మాట్లాడుకుందామని, అందరిదీ ఒకే పార్టీ అని జెడ్పి చైర్ పర్సన్ తెలపడంతో సర్పంచ్ రవి జోక్యం చేసుకొని మాది ఏ పార్టీ అని ప్రశ్నించారు. ఇప్పటివరకు మాకు ఎలాంటి సమాచారం లేదని రవి తెలిపారు. దీంతో ఎంపిటిసి చంద్రప్రకాష్ జోక్యం చేసుకొని తమ సమస్యను ఎమ్మెల్సీకి తెలియజేశామని వారే పరిష్కరిస్తారని సర్పంచ్‌ను సముదాయించారు. దీంతో జెడ్పి చైర్ పర్సన్ జ్యోతి తిరిగి ప్రచారంలోకి వెళ్లిపోయారు. ఏది ఏమైనా శాయంపేట గ్రామంలో 70శాతం ప్రాబల్యం ఉన్న పద్మశాలి కులస్తుల ఓట్లను శాసించే ఎంపీటీసీ, సర్పంచ్‌లను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సమన్వయం చేసుకోకపోవడంతో, సిరికొండ మధుసూదన చారి వర్గంగా ఉన్న వీరు పార్టీ మారే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

మతతత్వ బీజేపీని, అవినీతి బీఆర్‌ఎస్‌లను ఓడించండి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

దేశంలో మోడీ కారణంగా, రాష్ట్రంలో కెసిఆర్ కారణంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, మతతత్వ బీజేపిని, అవినీతి బిఆర్ఎస్ లను ప్రజలందరూ ఓడించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం జిల్లా నాయకురాలు మండ సదాలక్ష్మి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో మోడీకారణంగా, రాష్ట్రంలో కేసీఆర్ కారణంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం లౌక్యవాదానికి ముప్పు వాటిల్లనుందని కాపాడుకునేందుకు ప్రజాస్వామ్య లౌకికశక్తులను ఈ రాష్ట్రంలో గెలిపించి బిజెపిలను ఓడించేందుకు సిపిఐ కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. మరొకపక్క గుత్తపెట్టుబడుదారులకు కార్పొరేట్‌సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటుపరం చేస్తూ వాటిని నిర్వీర్యం చేస్తూ దేశ సంపదలను కార్పొరేట్ వ్యవస్థలకు కట్టబెట్టుతున్నారని సమాజ శ్రేయస్సు కోసం సిపిఐ కార్యకర్తలు రానున్నఅసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో తగినగుణపాఠం చెబుతార న్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కింద స్థలాలు ఇండ్లు ఇవ్వడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితిసభ్యులు శ్రీనివాస్, జిల్లా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల కాద్రి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఉట్కూరు రాములు, లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, పల్లేరు వీరస్వామి, కామర వెంకటరమణ, సంతోష్, కొట్టేపాక రవి, మోత లింగారెడ్డి, బట్టు మల్లయ్య, మాలోత్ శంకర్, నరసయ్య, దీన తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని బీసీ కాలనీలో రోడ్డు క్రాస్ చేస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం శాయంపేటకు చెందిన కందగట్ల కుమారస్వామి బుధవారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లి తిరిగి వస్తూ తన ఇంటి ఎదురుగా రోడ్డు క్రాస్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన బాసాని రామకృష్ణ, ఎ.హరీష్ పొలం పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తు ఢీ కొట్టాడు. ఈ ఘటనలో కుమారస్వామికి ఎడమకాలు విరగగా, ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై నుండి ఎగిరి కింద పడిన రామకృష్ణకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించారు. 40 నిమిషాల తర్వాత అంబులెన్స్ ఆత్మకూరు నుండి రావడంతో అప్పటివరకు క్షతగాత్రులు గాయాల బాధను అనుభవిస్తూ రోడ్డుపైనే ఉండడంతో కాలనీవాసులు 108 సేవలపై అసహనం వ్యక్తం చేశారు. అంబులెన్స్ వచ్చాక కుమారస్వామిని 108వాహనంలో ఎంజీఎం కు తరలించగా, ప్రైవేట్ ఆటోలో రామకష్ణను ఆసుపత్రికి తరలించారు.

జీఎస్‌ఆర్ నామినేషన్‌కు తరలిన నేతలు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు బుధవారం నామినేషన్ వేస్తుండడంతో కాంగ్రెస్ మండల నాయకులు పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వాహనాలలో తరలి వెళ్లారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్

నవతెలంగాణ-శాయంపేట



నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నిక ల్లో ప్రజలు అప్ర మత్తంగా ఉండి, తమ అమూల్యమైన ఓటుహక్కును ఎటువంటి ప్రలోభాలకు గురికా కుండా నిష్పక్షపాతంగా వినియో గించుకోవాలని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ ప్రజలకు సూచించారు. మండలంలోని పత్తిపాకలో శాయంపేట పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సార్వత్రికఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఏసిపి పాల్గొని మాట్లాడారు. ఎలక్షన్ సమయంలో ఏదైనా నేరాలకు పాల్పడినట్లయితే దాని పర్యవసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. గ్రామాలలో ఉన్న ప్రజలు గ్రూపులుగా విడిపోయి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని అన్నారు. ఎన్నికల రీత్యా గ్రామాలలో మద్యం, డబ్బులపంపిణీ చేసినట్లయితే ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, వివిధ పార్టీల కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

- ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ

నవతెలంగాణ-హన్మకొండ



నవంబర్ 11 న హైదరాబాద్ లో మంద కష్ణ మాదిగ నిర్వహించే మాదిగల విశ్వరూప మహా సభ కు పార్టీలకు అతీతంగా లక్షలాదిగ మాదిగలు వచ్చి విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జాతీయ నాయకులు కుమార్ మాదిగ కొరారు. బుదవారం ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహా సభ యొక్క గోడ పత్రికలు ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో మాదిగలు పార్టీల చుట్టూ తిరిగితే మిగిలేది శూన్యమే అని అన్నారు. ఓట్ల కోసం, పదవుల కోసమే పార్టీలు మాదిగలను ఉపయోగించుకుంటున్నారే తప్ప మాదిగల సంక్షేమం పట్ల చిత్తశుద్ది లేదని అన్నారు. నిజంగా రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఇన్నేళ్ళు ఎస్సీల వర్గీకరణ కోసం ఎందుకు పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల రాజకీయ పార్టీల వైఖరి నోటితో మాట్లాడి నొసలుతో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. అందుకే రాజకీయ పార్టీల చుట్టు తిరగకుండా జాతి భవిష్యత్తు కోసం మాదిగలంత ఉద్యమానికి సిద్దం కావాలని అన్నారు. ఈ కీలక సమయంలో నవంబర్ 11 న లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నామని, ఇళ్లకు తాళాలు వేసి మాదిగలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా సభకు ముఖ్య అతిథిగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాబోతున్నారని మరియు వర్గీకరణ లేకపోవటంతో మాదిగలు ఎంత నష్ట పోతున్నారో వర్గీకరణ ఎంత బలంగా కోరుకుంటున్నారో మోడీకి తెలిసేలా మాదిగల ఆవేదన అర్థం అయ్యేలా లక్షలాదిగా మాదిగలు హైదరాబాద్ కు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జన్ను దినేష్ మాదిగ, గంగరాపు శ్రీనివాస్ మాదిగ ,బొడ్డు శాంతి సాగర్ మాదిగ ,రాజరపు కిరణ్ మాదిగ, మంద వర్ధన్ మాదిగ ,మంద జాన్సన్ మాదిగ, చిలుక రాజు మాదిగ ,ఎలుకటి రవి మాదిగ, ఓర్రే ప్రశాంత్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పెద్ది సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి పెద్ది రెండు సెట్‌ల నామినేషన్‌ను అందజేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మొగిళి ప్రతాప్ రెడ్డి రెండో సెట్ నామినేషన్‌ను అందజేయగా మరో ఇండింపెండెంట్ అభ్యర్థిగా ఇమ్మడి బాబు, పెంచల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని 13,14, 1,2, 3, 15 వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రచారం చేశారు. వార్డులలో మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. పలు కూడిలలో పెద్ది మాట్లాడారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ముందుకు వెళ్లాలంటే మరో సారి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కన్పించే అభివృద్ధిని చూడాలని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఓట్లడిగేందుకు వచ్చే వ్యక్తి తన పదవీ కాలంలో ఏం చేశాడో పరిశీలించాలన్నారు. అందుబాట్లో ఉంటూ సేవలందించే తాను కావాలో ఓడినా, గెలిచినా కానరాకుండా పోయిన వారు కావాలో ఆలోచించాలన్నారు. పట్టణం పురోభివృద్ధి సాధించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, వార్డు కౌన్సిలర్‌లు జుర్రు రాజు యాదవ్, రుద్ర మల్లీశ్వరీ, దేవోజు తిరుమల, బోళ్ల స్వామి, మాదాసి శ్రీనివాస్, వీరన్న, బీరం నాగిరెడ్డి, రుద్రారపు పైడయ్య, గోనె యువరాజు, ఆబోతు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గొడ్డలి దాడిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ధర్మసాగర్



గొడ్డలి దాడి లో వ్యక్తి మతి చెందిన ఘటన బుధవారం మండ లంలోని సాయిపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక సీఐ శ్రీధర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం ఎలుకతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామ నివాసి గండికోట లక్ష్మణ్ (28)ను మండలంలోని సాయిపేట గ్రామంలో దద్దు రాజయ్య అతని కుమారుడు దద్దు మహేందర్ ఇరువురు గొడ్డళ్లతో నరికి హత్య చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంటుంది. మంగళవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో గొర్రెల మంద నుంచి గొర్రెలను దొంగతనము చేయడానికి వచ్చారనే నేపంతో లక్ష్మణ్ పై కొమ్మగొట్టే గొడ్డలితో దాడి చేయడంతో అక్కడికక్కడే లక్ష్మణ్ మృతిచెందారన్నారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించామని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దాస్యంకు పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు : నాయిని



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌కు పర్సంటేజీల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని అభివృద్ధిపై నిలదీస్తే కాంగ్రెస్ నాయకులపై దాడి చేయించారని ఎమ్మెల్యే గా గెలవగానే అభివృద్ధి ఏందో చూపిస్తామని 58 వ డివిజన్ ప్రజా దీవెన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవన యాత్రలో భాగంగా గురువారం రోజున హన్మకొండ 58 వ డివిజన్‌లో బాలయ్య హొటల్ నుండి ప్రారంభమై టీఎన్జీవోస్ కాలని, వాటర్ ట్యాంక్, మస్జిద్, ఇందిరానగర్, ఎస్.సి. కాలని, జీసస్ విగ్రహం, సెయింట్ పీటర్స్ చర్చి, వడ్డేపల్లి , తాళ్ళపల్లి ఎస్.సి. కాలని, సియోను మందిరం, బి.సి.కాలని, ఐపీసీ చర్చి నుండి సాగి రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది అని నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది అన్నారు.

బీఆర్ఎస్. ప్రభుత్వం. కేవలం అధికారంలోకి రావడానికి పార్టీలు ప్రజలను మభ్య పెట్టి హామీలు గుప్పిస్తున్నారు అని అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతారు కాబట్టి ప్రజలు, విద్యావంతులు, మేధావులు గమనించాలని కాంగ్రెస్కే ఓటేసి గెలిపించాలని అన్నారు. అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తాళ్ళపల్లి సుధాకర్, ఏఐసిసి ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, కార్పో రేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పోరేటర్ ఏ. నాగరాజు, తాళ్ళపల్లి మేరీ, తాళ్ళపల్లి విజయ్, అనుకోటి పున్నం, డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, గుంటి స్వప్న, మహమ్మద్ ముస్తాక్ నేహాల్, తాళ్ళపల్లి రవీందర్, ప్రసన్న కుమార్, సునీల్, ఇమ్మడి అనిల్, బొచ్చు బోస్, ఇల్లందుల నరేష్, తన్నూరు స్వామి, ఎస్ మోహన్ దాస్, జాషువా, స్వామి నాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
13
జనగామ
గురువారం | నవంబర్ 9, 2023 | www.navatelangana.com

రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు







నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ శాసన సభ్యులు, డిసిసి అధ్యక్షులు, పార్టీ అసెంబ్లీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముందుకు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఒకరికొకరు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింగరావు, ఉడుత రవి, నాయకులు కరుణాకర్‌రెడ్డి, దూడల సిద్దయ్య గౌడ్, ఉడుత రవి, ఎంపిటిసి మెరుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, చిర్ర సత్యనారాయణరెడ్డి, భైరగోని చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ యూత్ అధ్యక్షుడు గండు అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు తెలంగాణ ఉద్యమకారులు గంజి శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల కట్టయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అజయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ ప్రజలు రుణం తీర్చుకోవాలి అంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అవినీతికి పాల్పడిన తెలంగాణ ప్రజలంతా మమేకమై కుటుంబ పాలన అంతం చేసి ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్‌ను గెలిపించుకొని నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. అదేవిధంగా సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి ఇనుగుర్తి మండలంలో అత్యధిక మెజార్టీ చూపిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి, కిసాన్ సేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, అయ్యగారిపెల్లి అధ్యక్షుడు మామిడి జనార్ధన్,మండల యువజన ఉపాధ్యక్షుడు నద్దునూరి ప్రశాంత్, బానోతు సూర్య , జిల్లా నా యకుడు కొట్టం చరణ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నాగెల్లి సుదీర్, చట్టబోయిన యాకన్నా, దీకొండ నరేందర్, కొల్లిపాక నారాయణ, కూటికంటి కిరణ్ గౌడ్, కాయితోజు రాజ్ కుమార్, సలీం పాషా, కొట్టంరాము,ఎండి ఖలీల్, మంకాలి సలీం, సోమయ్య, సాంబరాజు, యాకన్న, రాజు,హరీష్ పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్‌ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి 54 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సర్పంచ్ బోడా రమేష్, రాసమల్ల నాగేశ్వర రావు, నాగరాజు, భూక్య రవి నాయాక్, కోడి శ్రీనివాస్, నాగేందర్, వెంకటేశ్వర్లు, సాంబాశివరావ్, యాదగిరి, వెంకన్న, మధుకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : మండల గ్రామ శాఖ అధ్యక్షులు కన్నబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి గంగా నరసింహా రెడ్డి సొసైటీ డైరెక్టర్ చంద్రమౌళి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చెవుల పరశురాములు మండల కోఆర్డినేటర్ ప్రజ్ఞాపురం శ్రీధర్,సీనియర్ నాయకులు సారబు మధు గుప్తా, వెల్దండ మాజీసర్పంచ్ భైరగోని ఆంజనేయులు, హనుమంతపురం మాజీ సర్పంచ్ ఇరుగు కృష్ణమూర్తి, ఇనుగాల రవీందర్ రెడ్డి, నర్మెట్ట సోషల్ మీడియా ముక్కెర రాజేష్ యాదవ్, గుర్రాల మహిపాల్ రెడ్డి, గజ్జెల్లి యాదయ్య, గద్దల కుమార్,పోతారం మాజీ సర్పంచ్ వగలబోయిన యాదగిరి, దామెర లూకా, మంద చంద్రయ్య, శివన్న, ఎర్రబోయిన మహేందర్, గాలి రామకృష్ణ, మడిపేద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్లలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కెక్ కట్ చేసి పంపిణీ చేశారు. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు వార్డు సభ్యులు డికోండ రాజు,యాదగిరి, భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, అశోక్, రామలింగం, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.






చనిపోయిన నా శవం మీద కాంగ్రెస్ జెండానే ఉంటుంది

- తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు
- పాత తండా సర్పంచ్ ఇస్లావత్ బాలు నాయక్
- గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ చందు నాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని పాత తండా సర్పంచ్ ఇస్లావత్ బాలు నాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ చందు నాయక్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో విలేకరుల ఏర్పాటు చేసి ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ తన ఉమ్మడి కోమటిపల్లి గ్రామంలో పాత తండాలో 2018 నుండి 2013 వరకు సర్పంచిగా బాధ్యతలు స్వీకరించి తన గ్రామం తండా అభివృద్ధి పనుల కోసం అధికారంలో లేకపోయినా కష్టపడి పోరాడి బిఆర్ఎస్‌కు వత్తాసు పలకకుండా ఇతర అధికారులకు, గ్రామానికి అభివృద్ధి పనులకు అడ్డుకున్న సహించిఉన్నాం.అయినప్పటికీ మాపై పార్టీ మారుతున్నాడు అనే దుష్ప్రచారంచేసే నాయకులకు మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వదలమన్నారు. గ్రామస్తులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు కాంగ్రెస్ పార్టీని, మా కుటుంబాన్ని టార్గెట్ చేసి విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. ఇందిరాగాంధీ నుంచి చెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి వరకు మాకు కాంగ్రెస్ పార్టీకి విడదీయని రాని బంధం ఉందని కాంగ్రెస్ పార్టీని విడాలంటే చనిపోయిన మా శవం మీద కాంగ్రెస్ జెండానే ఉండి కాటికి పోతాము తప్ప డబ్బులకు అమ్ముడు పోయే వాళ్లమైతే రెండు పర్యాయాలు సర్పంచ్‌గా గెలిచిన రోజే పోయే వాళ్ళమని ఆవేదన వ్యక్తం చేశారు. 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. కోమటిపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో ఇనుగుర్తి మండలంలో ఈసారి కాంగ్రెస్ భారీ మెజార్టీతో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములను ప్రతి గడపగడపకు అధికారంలోకి వచ్చిన వెంటనే అందేలా చేస్తామని వారు తెలిపారు.

నియోజకవర్గం విస్మరించి కార్యక్రమాలా..?

బిజేపి నియోజక వర్గ ఇంచార్జీ పెరుమాండ్ల

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గ ఇన్చార్జిని విస్మరించి ఎన్నికలవేళ పార్టీ కార్యక్రమాలు చేస్తున్నారని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తొమ్మిదేళ్లుగా నియోజకవర్గ ఇన్చార్జిగా పార్టీ కార్యక్రమంలో పాల్గొంటున్న తనకు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు చేపట్టడంపై తప్పుపట్టారు ఇప్పటివరకు పార్టీ ఆదేశానుసారం తన సొంత ఖర్చులతో పార్టీని బలోపేతానికి ఎంతో పాటు పడినట్లు తెలిపారు. తనపై లేనిపోని ఆరోపణలతో పార్టీకి రాజీనామా చేసినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అధిష్టానం అవకాశం కల్పిస్తే తన కష్టానికి ఫలితంగా మరో మారు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వంగ వేణు, నల్ల సంపత్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ని గెలిపించుకొని అభివృద్ధి చేసుకుందాం

- ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దూడల కనకయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సేవకుడిగా ముఖ్యమంత్రి వెన్నంటే ఉండే వ్యక్తి మన నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బచ్చన్నపేట ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి చేకూరే పథకాలను తీసుకొచ్చి అభివృద్ధి చేసిందన్నారు. ఇప్పటికే దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగిందన్నారు. ఈసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వీరి వెంట మండల మండల పార్టీ అధ్యక్షుడు బోడిగం చంద్ర రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని తేజావత్ రామ్‌సింగ్ తండా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన సర్పంచ్ బోడా మంగీలాల్ కాంగ్రెస్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి నాయక్ ఆధ్వర్యంలో చేరారు. బుధవారం సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, మండల, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అనుచరులతో సహా 300 మందితో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నా గెలుపు కోసం ప్రతీ ఒక్కరు సైనికునిలా పని చేయాలని సూచించారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా మురళి నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చిట్టి వెంకన్న, మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మలు, అర్రెం వీరస్వామి, బొల్లి కొండ మధు, పూజారి శంకర్, శ్రీపాల్ రెడ్డి, చంటి స్వామి, గుండెంగా సర్పంచ్ రవి సింగ్ రాథోడ్, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

భాదిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల గ్రామంలో భారాస నాయకులు ఉప్పల చెన్నలు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు.వారితో పాటుగా చిట్ల భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మోతె వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ గుర్రం యాదగిరి, మాజీ సర్పంచ్ బర్ల అబ్బసాయిలు, కొత్తకొండ గోవర్ధన్, నల్ల మైశయ్య, గొరిగే మల్లయ్య గుర్రం బాలరాజు, సీనియర్ నాయకులు శ్రీ నల్ల లక్ష్మయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు జేగ్గం ఆనంద్, మారబోయిన కొమురయ్య, వార్డు సభ్యులు జేగ్గం అశోక్, కొమ్మరాజుల నర్సిహిములు, సినక్క, గొరిగి సత్తయ్య, సింగారం వెంకటేష్, గొరిగే రాజు, నారగొని లింగ మూర్తి, మారాటి మల్లయ్య గంపల ఎల్లయ్య ఎదునూరి నరేష్ తదితరులు ఉన్నారు.

